ఈనాడు
మెదక్
గురువారం 24 ఆగస్టు 2017 16 పేజీలు

ఆరెకరాల్లో దెబ్బతింది

– రాములు, శివ్వంపేట



ఈ వానాకాలంలో ఆరు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశా. ఎకరాకు రూ.10 వేలకు పైగా ఖర్చయింది. వర్షాలు సరిగ్గా లేక పంట ఎదగలేదు. అడపాదడపా పడ్డ వానలకు మొక్క ఎదిగినా బలమైన కంకి రాని పరిస్థితి. ఈ ప్రాంతంలో మొక్కజొన్న సాగుచేసిన రైతులందరి పరిస్థితి ఇలాగే ఉంది.

పెట్టుబడీ గగనమే..

– మల్లయ్య, బోనాల



ఏటా మొక్కజొన్న సాగుచేస్తాం.. ఈ సారి మొదట్లో ఆశించిన వానలు పడటంతో మూడెకరాల్లో మొక్కజొన్న వేశాం. వర్షాలు లేక పంటంతా ఎండిపోయింది. ఎకరాకు రూ.11 వేల వరకు పెట్టుబడి అయింది. కనీసం పెట్టుబడి రాని దుస్థితి నెలకొంది.

దిగుబడిపై దిగాలు!

- మొక్కజొన్నకు చేటుతెచ్చిన వర్షాభావం
- నీరందక కంకి ఎదుగుదలపై ప్రభావం
- మిడతల దాడితో మరింత నష్టం
- ఆందోళనలో రైతన్నలు

న్యూస్‌టుడే, మెదక్, చేగుంట, శివ్వంపేట

అనుకున్నంతా అయింది..! తీవ్ర వర్షాభావంతో మొక్కజొన్న పంట దెబ్బతింది. పంట ఎదిగే, కంకిపాలుపోసే దశలో నీరందలేదు. దీంతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపనుంది. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో కాస్త ఆశాజనకంగా ఉన్న పంటపై మిడతలు దాడిచేసి నాశనం చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో పెట్టుబడి సైతం చేతికందని పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మెతుకుసీమలో వరి తరువాత ఎక్కువగా సాగయ్యే ప్రధాన పంట మొక్కజొన్న. ఈసారి వానాకాలంలో తొలకరి జల్లులు కురియగానే సాగు చేపట్టారు. జూన్ నెలలో ఆశాజనకంగా వర్షాలు పడటంతో జిల్లా వ్యాప్తంగా దాదాపు అన్ని మండలాల్లో వేలాది మంది రైతులు ముమ్మరంగా పంట వేశారు. సాగు విస్తీర్ణం 69,962 ఎకరాలుగా వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. కాగా 55 వేల ఎకరాలకు పైగా పంట సాగైంది. మొక్కజొన్న పంటకు నీరు ఎక్కువగా అవసరం లేకున్నా నల్లరేగడి నేలల్లో సాగుచేసిన పంటకైతే 10-15 రోజులకు ఒకసారి, ఎర్ర, ఇసుకనేలల్లో 4-5 రోజులకు ఒకసారి నీరు అవసరం. తదనుగుణంగా వర్షాలు పడితేనే మొక్కలు బాగా ఎదుగుతాయి. ముఖ్యంగా కంకి ఎదిగేదశలో నీటి తడి చాలా అవసరం. సమయానుకూలంగా వానలు పడి మొక్కకు సరిపడ నీరందితేనే కంకి బాగా ఎదిగి గింజలు వస్తాయి. ఈసారి అందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. జూన్‌లో మురిపించిన వరుణుడు, జులై నెలలో పత్తా లేకుండా పోయాడు. పంట సాగుచేసిన చాలా ప్రాంతాల్లో 15-20 రోజుల వరకు వర్షాలు పడలేదు. దీనికితోడు వేసవికాలం మాదిరిగా ఎండలు కాసాయి. ఈనెలలో జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో నీరందక ఎండిపోయిన మొక్కజొన్నకు కాస్త మేలు కలిగినా ఆ తరువాత మళ్లీ కంకి ఎదిగేదశలో తీవ్ర వర్షాభావ పరిస్థితి నెలకొంది.



శివ్వంపేటలో దెబ్బతిన్న మొక్కజొన్న పంట

దాదాపు 70శాతం..!

జిల్లాలోని చేగుంట, చిన్నశంకరంపేట, వెల్దుర్తి, కొల్చారం, శివ్వంపేట, చిలప్‌చెడ్, హవేలిఘణపూర్, మెదక్, పెద్దశంకరంపేట, అల్లాదుర్గం తదితర మండలాల పరిధిలో వర్షలోటు నెలకొని దాదాపు 70 శాతంపైగా పంట దెబ్బతింది. పక్షం రోజులకు పైగా వానలు లేకపోవడంతో దాదాపు అంతటా కంకి ఎదుగుదల లోపించింది. సమయానుకూలంగా వానలుపడితే మొక్కజొన్న దిగుబడి ఎకరాకు 20-25 క్వింటాళ్ల వరకు వస్తుంది. ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే 10-15 క్వింటాళ్లకంటే ఎక్కువ దిగుబడి రాని పరిస్థితి ఉందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. దున్నడం మొదలుకుని విత్తనాలు, ఎరువులు, కలుపు, కూలీ ఖర్చులు అన్నీ కలుపుకుని ఎకరా విస్తీర్ణంలో మొక్కజొన్న సాగుకు రూ.10-12 వేల వరకు ఖర్చుకాగా, వర్షాభావంతో పంట దెబ్బతినడంతో పెట్టుబడి చేతికందని పరిస్థితి ఉందని రైతులు వాపోతున్నారు. జిల్లాలో అక్కడక్కడా ..మిగతా 7లో

'నయనజ్యోతి'తో దృష్టి లోపాల నివారణ



ఉపాధ్యాయుల శిక్షణలో మాట్లాడుతున్న పాలనాధికారి భారతి హోళికెరి

మెదక్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పోషకపదార్థాల లోపం వల్ల విద్యార్థులకు చిన్నతనంలోనే దృష్టి సమస్యలు వస్తున్నాయని, ఈ లోపాలను గుర్తించి నివారించేందుకు నయనజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు పాలనాధికారి భారతి హోళికెరి తెలిపారు. 'నయనజ్యోతి చిన్నారుల చూపునకు చేయూత'లో భాగంగా ఎంపిక చేసిన ఉపాధ్యాయులకు బుధవారం కలెక్టరేట్‌లో శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన పాలనాధికారి మాట్లాడుతూ తరగతిలో వెనకవరుసలో ఉన్న విద్యార్థులకు చదువుపై ఆసక్తి ఉన్నా బోర్డుపై ఉపాధ్యాయుడు రాసే అక్షరాలను సరిగ్గా గుర్తించక ఇబ్బందులు పడుతుంటారు. అలాంటి విద్యార్థులను గుర్తించి వారిలో ఉన్న లోపాలను సరిదిద్దేందుకు నయనజ్యోతి ..మిగతా 7లో

నేడు 'కాళేశ్వరం'పై ప్రజాభిప్రాయ సేకరణ

కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా పర్యావరణ అనుమతులకు సంబంధించి గురువారం మెదక్‌లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించనున్నట్లు పాలనాధికారి తెలిపారు. స్థానిక సాయిబాలాజీ గార్డెన్స్‌లో ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని పేర్కొన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ విషయమై కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షించారు. పర్యావరణంపై మాత్రమే అభిప్రాయాలు సేకరిస్తామని, భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపుల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామన్నారు. సమావేశంలో వ్యవసాయశాఖ జిల్లా అధికారి పరశురాంనాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీఎం సారొస్తారొస్తారు..!

- నర్సాపూర్‌లో రూ.7 కోట్లతో అధునాతన ఆసుపత్రి నిర్మాణం
- నెల రోజులుగా ప్రారంభానికి ఎదురుచూపు



న్యూస్‌టుడే, నర్సాపూర్

నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో వంద పడకల ప్రభుత్వాసుపత్రి భవనం సిద్ధమైంది. నెల రోజుల క్రితమే పనులన్నీ పూర్తి చేసుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవానికి ఎదురు చూస్తోంది. సీఎం ఎప్పుడు వస్తారా.. సకల సౌకర్యాలతో ముస్తాబైన వైద్యశాల ఎప్పుడు అందుబాటులోకి వస్తుందా...అని ఈ ప్రాంత ప్రజలు ఎంతో ఆశతో ఉన్నారు. గతంలో పలుమార్లు సీఎం వస్తారని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రకటించినా వాయిదా పడుతూ వస్తోంది. రూ.7.03 కోట్లతో పక్కా భవనాన్ని నిర్మించగా రూ.4 కోట్లతో వైద్యపరికరాలు సమకూర్చారు. కార్పొరేట్ ఆసుపత్రిని తలదన్నే రీతిలో ఏర్పాట్లు చేశారు. వినియోగంలోకి వస్తే రోగులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయి.

మొత్తం 127 గదులు...: భవనాన్ని జీప్లస్ టూలో నిర్మించారు. మొత్తం 127 గదులు ఉన్నాయి. ఇన్‌పేషంట్, ఔట్‌పేషంట్ల రాకపోకలకు వేర్వేరుగా ద్వారాలు ఏర్పాటు చేశారు. అత్యవసర వైద్యం అందించాల్సిన వారికి ఒక ద్వారం ఉంది. ఇన్, ఔట్‌పేషంట్ వార్డులు, ఎక్స్‌రే, ఈసీజీ, స్కానింగ్, ఐసీయూ, ఔషధాల పంపిణీ వార్డులు, నర్సులు ,వైద్యుల విశ్రాంతి గదులు, పరిపాలనకు అవసరమైన గదులు నిర్మించారు. తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.4 కోట్లతో అత్యాధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేశారు. డిజిటల్ ఎక్స్‌రే, ఐసీయూకు సంబంధించిన పది పడకలు, ఏడు మల్టీ ప్యారా ఛానెల్‌లు, పది చిన్నపిల్లల పడకలను సిద్ధం చేశారు. వైద్యశాల ఆవరణాన్ని పూలమొక్కలు, లాన్‌తో తీర్చిదిద్దారు. ప్రారంభోత్సవం అంశాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వద్ద ప్రస్తావించగా వచ్చే నెల మొదటి వారంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



శస్త్రచికిత్స విభాగంలో పరికరాలు



వార్డులో సిద్ధంగా పడకలు

పాత రాళ్లు.. పైపై పూతలు

నాసిరకంగా అభివృద్ధి పనులు ■ గజ్వేల్ ఆర్టీసీ డిపో వద్ద పరిస్థితి


ఆర్టీసీ డిపో వద్ద పాత రాళ్లతో చేపడుతున్న ప్రహరీ పనులు


నిర్మాణానికి తీసుకొచ్చిన పాత రాళ్లు, మట్టిని తలపిస్తున్న ఇసుక

న్యూస్‌టుడే, గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు పదికాలల పాటు సౌకర్యంగా ఉండేలా, నాణ్యంగా ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కోరుకుంటుండగా.. స్థానికంగా కొన్ని పనులు మాత్రం భిన్నంగా జరుగుతున్నాయి. అధికార పార్టీ మాదే కదా.. మమ్మల్ని అడిగేదెవరు? అన్నట్లు కొందరు నేతలు గుత్తేదారులుగా మారి ఇష్టారాజ్యంగా పనులు చేపడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గజ్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రయాణికులకు సేవలందించేందుకు ప్రజ్ఞాపూర్‌లో రెండు దశాబ్దాల క్రితం ఆర్టీసీ బస్సుడిపో ఏర్పాటైంది. డిపో సమస్యలను పరిష్కరించి మరింత అభివృద్ధి పరచాలన్న సదుద్దేశంతో తెరాస ప్రభుత్వం ఆరు నెలల క్రితం ప్రహరీ, అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి గడా నిధుల నుంచి రూ.20 లక్షలు మంజూరుచేసింది. ఈ పనులకు మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి గత మే 6న శంకుస్థాపన చేయగా రెండు నెలల క్రితం పనులు ప్రారంభించారు. సీసీ రోడ్లు పూర్తవగా ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి ప్రహరీ నిర్మాణ పనులు తూతూమంత్రంగా సాగిస్తున్నారు. మట్టి కొట్టుకుపోయిన పాతరాళ్లను ఇందుకు వినియోగిస్తున్నారు. ఇసుక కూడా మట్టిని తలపించేలా ఉంది. ఓసారి ఉపయోగించగా మట్టి కొట్టుకుపోయిన పాతరాళ్లను వినియోగిస్తే సిమెంటు, కాంక్రీటు పటుత్వం కోల్పోయి గోడ మూన్నాళ్లకే కూలిపోయే ప్రమాదం ఉందని మేస్త్రీలు చెబుతున్నారు. కానీ ఇక్కడ అదేం పట్టకుండా పాత రాళ్లతోనే పనులు చేయిస్తున్నారు. సీసీ రోడ్డు కూడా రెండు నెలలకే పలు చోట్ల కంకర తేలిపోయింది. ఇసుక, సిమెంటు కాంక్రీటు తగిన పరిమాణంలో వినియోగించకపోవడంతో కంకర తేలిపోతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకుని పనులు నాణ్యంగా సాగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

నాణ్యతలో రాజీ లేదు

– సురేందర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈ, గజ్వేల్

ప్రహరీ నిర్మాణానికి పాత రాళ్లు వినియోగిస్తున్న విషయం చూడలేదు. వెంటనే పరిశీలించి చర్యలు చేపడతాం. నాణ్యత విషయంలో రాజీ లేకుండా పనులు చేయిస్తున్నాం. ఎక్కడైనా లోపిస్తే గుత్తేదారుతోనే సరిచేయిస్తాం.

డీజే, మైక్‌సెట్‌లకు అనుమతి లేదు: ఎస్పీ


శాంతి కమిటీ సమావేశానికి హాజరైన ప్రజలు

మెదక్ కలెక్టరేట్: వినాయక చవితి సందర్భంగా పట్టణాల్లో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే గణేశ్ మండపాల వద్ద డీజే, మైక్‌సెట్‌లకు అనుమతి లేదని ఎస్పీ చందనాదీప్తి స్పష్టం చేశారు. బుధవారం స్థానిక ద్వారకా గార్డెన్స్‌లో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పోలీస్‌చట్టం అమలులో ఉందని, గణేశ్ మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలీస్‌శాఖ అనుమతి తీసుకోవాలని సూచించారు. విద్యుత్‌శాఖ అనుమతి తీసుకుని మండపాల వద్ద విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. మతసామరస్యంతో ప్రజలంతా వినాయకచవితి, బక్రీద్ పండగలను జరుపుకోవాలని పేర్కొన్నారు. ఎవరూ చట్టాన్ని తమ చేతిలో తీసుకోకూడదని, ఎవరిపైనైనా అనుమానం ఉన్నా, విస్ఫోట వస్తువులు, ఆయుధాలు కన్పించిన వెంటనే 73306 71900కు వాట్సప్ లేదా 100కు ఫోన్ చేయాలని సూచించారు. వదంతులను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో పండగలు జరుపుకోవాలని, అన్ని మతాలవారు పోలీస్‌శాఖకు సహకరించాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ రాంచంద్రారెడ్డి, పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్‌గౌడ్ పాల్గొన్నారు.

పశువులను తరలిస్తున్న నాలుగు వాహనాల పట్టివేత


వాహనంలో పశువులు

నర్సాపూర్, శివ్వంపేట: నిబంధనలకు విరుద్ధంగా నాలుగు వాహనాల్లో పశువులను తరలిస్తుండగా నర్సాపూర్‌లో పోలీసులు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. పట్టుకున్న వాటిని నాచారంలోని గోశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలో ఇద్దరు హోంగార్డులను అడ్డగించి పశువులను తోలుకుపోయిన ఘటన శివ్వంపేట మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బక్రీద్ నేపథ్యంలో బుధవారం ఉదయం నర్సాపూర్‌లోని అంబేడ్కర్ కూడలిలో తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో శ్రీకాకుళం నుంచి ఒక వాహనం, హత్నూర మండలం నుంచి ఒక వాహనం, శివ్వంపేట మండలం నుంచి రెండు వాహనాలు వేర్వేరుగా పశువులను నర్సాపూర్ మీదుగా తరలిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తున్న వాహనాలను గుర్తించి పట్టుకున్నారు. నాలుగు వాహనాలను నాచారంలోని గోశాలకు తరలించారు. ఆ సమయంలో రెండు వాహనాల వెంట ఇద్దరు కానిస్టేబుళ్లు ధనుంజయ్, గోవింద్‌రావు, మరో రెండు వాహనాల వెంట హోంగార్డులు ఉమేశ్, రాజు వెళ్లారు. మార్గమధ్యలో శివ్వంపేట మండలం గూడూరుకు చేరుకునేసరికి హోంగార్డులు రక్షణగా ఉన్న రెండు వాహనాలను కొందరు అడ్డగించారు. హోంగార్డుల పట్ల దురుసుగా, దౌర్జన్యంగా ప్రవర్తించి, వారిని కదలకుండా పట్టుకున్నారు. రెండు వాహనాల్లోని పశువులను తోలుకుపోయారు. ఈ విషయమై నర్సాపూర్ ఎస్సై వెంకటరాజుగౌడ్ మాట్లాడుతూ స్థానికంగా పట్టుకున్న నాలుగు వాహనాలపై కేసులు నమోదు చేశామని చెప్పారు.

కేసు నమోదు

19 పశువులతో ఉన్న రెండు వాహనాలను గోశాలకు తరలిస్తుండగా హోంగార్డులను అడ్డుకుని వాటిని ఎత్తుకెళ్లిన ఘటనపై శివ్వంపేట పోలీసులు కేసు నమోదు చేశారు. చిన్న లారీలో 16 ఎద్దులు, దూడలు, ఒక టాటా ఏస్ వాహనంలో మూడు పశువులు ఉండగా పోలీసులను అడ్డుకుని వాటిని ఎత్తుకెళ్లారన్నారు. నర్సాపూర్ హోంగార్డులు ఉమేశ్, రాజాగౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గూడూరుకు చెందిన యూనుస్, అన్వర్, హైమద్‌తోపాటు పలువురిపై దొంగతనం, పోలీసులను అడ్డుకున్న సంఘటనల్లో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు శివ్వంపేట ఎస్సై గంగరాజు తెలిపారు.

రాజ్యాధికారం కోసం పోరాడదాం


మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రిష్ణారావు

కౌడిపల్లి: ముదిరాజ్‌లను బీసీ 'డి' నుంచి 'ఎ' లోకి చేర్చడానికి ప్రభుత్వాన్ని స్తంభింపజేయడానికి సిద్ధంగా ఉండాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్రిష్ణారావు పిలుపునిచ్చారు. బుధవారం కౌడిపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన మండలస్థాయి ముదిరాజ్ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాఖయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో క్రిష్ణారావు మాట్లాడుతూ ఇన్నాళ్లు ముదిరాజ్‌లను ఓట్లు వేయడం కోసం మాత్రమే పావులుగా వాడుకున్నారని తెలిపారు. రాజ్యాధికారం కోసం తగిన విధంగా పోరాడాలని సూచించారు. ఐక్యతతో ఉండి రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నించాలని సూచించారు. మహాసభ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు ముదిరాజులను చిన్నచూపు చూస్తున్నాయని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ముదిరాజుల బలమెంతో చూపించాలన్నారు. మత్స్యశాఖ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు గున్నాల నర్సింలు మాట్లాడుతూ ముదిరాజులకు రాజ్యాధికారం ఉండాలన్నారు. మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్నయ్య, నర్సాపూర్ సర్పంచి రమణారావు, తాలుకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దిగంబర్‌రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు లక్ష్మన్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు నిర్మలాదేవి, స్వాతంత్ర్య సమరయోధులు మల్లయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షులు సతీష్ తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు మల్లికార్జున ఆలయం నుంచి లక్ష్మీనర్సింహ ఫంక్షన్‌హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు.


గ్రామంలో ర్యాలీ

మెదక్ ఎమ్మార్సీలో అవినీతి భాగోతం

ఉపాధ్యాయుల బీమా ప్రీమియం రూ.3.15 లక్షలు మాయం

మెదక్, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు ఇటీవల ఉమ్మడి మెదక్ మండల విద్యాధికారి(ఎంఈఓ) సస్పెండ్ కాగా... మండల వనరుల కేంద్రంలో తాజాగా మరో అవినీతి భాగోతం వెలుగు చూసింది. ఉపాధ్యాయులకు సంబంధించిన బీమా ప్రీమియం సొమ్ము రూ.3.15 లక్షలు మాయమయ్యాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయుల జీవిత బీమా తాలూకు ప్రీమియం డబ్బులు చెల్లించేందుకు రెండు మార్గాలు ఉంటాయి. ఒకటి నేరుగా వారే చెల్లించుకోవడం, రెండోది ఎంఈఓ ద్వారా చెల్లించడం. రెండింటిలో ఏ విధానాన్నైనా ఎన్నుకునే అవకాశం వారికి ఉంటుంది. ఎంఈఓ ద్వారా బీమా ప్రీమియం చెల్లించడాన్ని ఎంచుకున్నట్టయితే ప్రతినెల జీతాల బిల్లులు చేసే సమయంలో సంబంధిత ప్రీమియం మొత్తాన్ని ఎంఈఓ ఖాతాలో జమ చేస్తారు. ఆ తర్వాత ఎంఈఓ బీమా ప్రీమియం డబ్బులకు సంబంధించి చెక్కును జీవిత బీమా సంస్థ(ఎల్ఐసీ) కార్యాలయానికి పంపితే సంబంధిత ఉపాధ్యాయుల పేరున జమవుతాయి. ఉమ్మడి మెదక్ మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేసే దాదాపు 150 మంది ఉపాధ్యాయులు ఎంఈఓ ద్వారా బీమా ప్రీమియం చెల్లిస్తున్నారు. సంబంధిత ఉపాధ్యాయులందరికి సంబంధించి ప్రతినెల రూ.1.05 లక్షలు ఎంఈఓ ఖాతాలో జమ అవుతున్నాయి. ఏప్రిల్, మే, జూన్ మూడు నెలలకు సంబంధించిన బీమా ప్రీమియం డబ్బులు ఉపాధ్యాయుల జీతాల్లో తగ్గించి ఎంఈఓ ఖాతాలో జమ చేసినప్పటికి జీవిత బీమా సంస్థ కార్యాలయానికి పంపనట్టు తెలిసింది. మూడు నెలలుగా బీమా ప్రీమియం చెల్లించడం లేదని సంబంధిత ఉపాధ్యాయులకు ఎల్ఐసీ కార్యాలయం నుంచి సందేశాలు రావడంతో వారు అవాక్కవుతున్నారు. నెలనెలా తమ జీతం నుంచి ప్రీమియం మొత్తం తగ్గిస్తున్నా ఎల్ఐసీలో జమ కాకపోవడంతో వారు కంగుతిన్నారు. ఈ విషయమై మండల వనరుల కేంద్రంలో ఆరా తీయగా మూడు నెలలుగా ప్రీమియం తాలూకు డబ్బులు జీవిత బీమా సంస్థ కార్యాలయానికి పంపడం లేదని తెలుసుకున్న ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. మూడు నెలలుగా ఎంఈఓ ఖాతాలో జమ అయిన డబ్బులు రూ.3.15 లక్షలు ఏమయ్యాయన్నది చర్చనీయాంశంగా మారింది. గత నెల వరకు మెదక్ ఎంఈఓగా పనిచేసిన నరేష్ సస్పెండ్ అయ్యారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయడంతోపాటు, అక్రమాలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

అధికారి వివరణ

ఈ విషయమై ప్రస్తుత ఎంఈఓ నీలకంఠం వివరణ కోరగా తాను ఇటీవలే బాధ్యతలు తీసుకున్నానని ఇది వరకటి విషయాలు తెలియవన్నారు. ఎంఈఓకు సంబంధించిన బ్యాంకు ఖాతా పుస్తకం, చెక్కుబుక్కు తనకు ఇంతవరకు అప్పగించలేదన్నారు. జులై నెలకు సంబంధించిన ఉపాధ్యాయుల జీతాల బిల్లులు పాస్ చేసేటప్పుడు సంబంధిత ఉపాధ్యాయుల బీమా ప్రీమియం రూ.1.05 లక్షలు మినహాయించినట్టు తెలిపారు. ఇదివరకటి ఎంఈఓ నుంచి ఒక చెక్కు తెప్పించి దాని ద్వారా బీమా ప్రీమియం డబ్బులు ఎల్ఐసీ కార్యాలయానికి పంపేందుకు సిద్ధం చేసినట్టు పేర్కొన్నారు.

అటవీ సిబ్బందికి కొండచిలువ అప్పగింత

కౌడిపల్లి: కౌడిపల్లి గ్రామ శివారులోని బతుకమ్మ తండా వద్ద గల పాఠశాలకు సమీపంలో కనిపించిన కొండచిలువను పట్టుకొని బుధవారం అటవీ శాఖ కార్యాలయంలో అప్పగించారు. తండాకు చెందిన యువకుడైన పాండు పాఠశాలకు సమీపంలో కొండచిలువను గుర్తించారు. దాదాపు ఆరు అడుగుల పొడవైన కొండచిలువను పట్టుకొని బస్తాలో బంధించి స్థానిక అటవీశాఖ కార్యాలయానికి తీసుకొచ్చారు. కొండచిలువను అటవీశాఖ బీట్ అధికారి రమేశ్ మహ్మద్‌నగర్ శివారులోని అటవీ ప్రాంతానికి తీసుకెళ్లి వదిలిపెట్టారు.


కొండచిలువను చూపిస్తున్న యువకుడు

పగుళ్ల భవనానికి ప్రారంభోత్సవం..!

ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి హెచ్చరించినా మారని తీరు


బాలసదనం భవనం

2015 జనవరి 17న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న బాలసదనం పనులను ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి పరిశీలించారు. బాలసదనం భవన నిర్మాణానికి పగుళ్లు రావడంతో అప్పట్లో పంచాయతీరాజ్‌శాఖ ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాక్సర్ పంచ్‌కు భవనం కూలేటట్టు ఉందని ఉపసభాపతి వ్యాఖ్యానించారు.


భవనానికి ఏర్పడిన పగుళ్లను చూసి అధికారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పద్మ(పాతచిత్రం)


కిటికి వద్ద..


శౌచాలయంపై పగుళ్లు


శౌచాలయం లోపల పగుళ్లు

న్యూస్‌టుడే, మెదక్ కలెక్టరేట్

పనులు పూర్తికావడంతో 2017 ఆగస్టు 21 బాలసదనం భవనాన్ని అధికారులు ఉపసభాపతి పద్మాదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. భవనంలో ఏర్పడిన పగుళ్లను అధికారులు సరిచేయకుండానే ప్రారంభోత్సవానికి సిద్ధం చేయడం గమనార్హం. పదికాలాల పాటు మన్నికగా ఉండాల్సిన భవన నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలి. ఎక్కడా కూడా పగుళ్లురాకుండా సిమెంట్, ఇసుకను సమపాళ్లలో కలపాలి. కానీ అధికారుల పర్యవేక్షణ కొరవడడం, గుత్తేదారుడి నిర్లక్ష్యంతో అప్పుడే భవనానికి పగుళ్లు ఏర్పడ్డాయి. లక్షలాది రూపాయలతో నిర్మించిన భవనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి బిల్లులు ఇవ్వాల్సిన అధికారులు అదేం పట్టించుకోకుండా ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హడావుడిగా నిర్వహించారు.

జిల్లాకేంద్రం మెదక్‌లో అనాథ పిల్లల కోసం స్త్రీ శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో బాలసదనం ఏర్పాటు చేశారు. 15 ఏళ్లుగా భవనం అద్దెభవనంలో కొనసాగుతూ వచ్చింది. ఆరేళ్ల క్రితం స్థానిక అగ్నిమాపక కేంద్రం వద్ద గల ఎస్సీ బాలికల వసతిగృహం ఆవరణలో ఓ గదిలోకి మార్చారు. ఇరవైమంది విద్యార్థినులతో బాలసదనం కొనసాగుతోంది. అద్దెభవనంలో కొనసాగుతున్న బాలసదనం భవనానికి సొంత భవనం సమకూర్చేందుకు 2005లో అప్పటి దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి మెదక్‌లో నగరబాట సందర్భంగా శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మండల వనరుల కేంద్రం పక్కన గల స్థలాన్ని ఎంపిక చేశారు. రూ.10 లక్షలు మంజూరవ్వగా అప్పట్లో టెండర్ దక్కించుకున్న గుత్తేదారుడు పనులు మొదలుపెట్టారు. తర్వాత నిధుల కొరత కారణంగా పనులు నిలిచాయి. అనంతరం పంచాయతీరాజ్ అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడంతో నిధులు మంజూరయ్యాయి. బీఆర్‌జీఎఫ్ ద్వారా రూ.3 లక్షలతో మిగిలిన పనులు పూర్తి చేయించారు. కానీ ఇంకా భవనంలో ఇతర పనులు చేపట్టాల్సి ఉండడంతో అధికారులు మరోసారి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపారు. దీంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ద్వారా రూ.6.50 లక్షలు కేటాయించారు. ఈ మేరకు భవనానికి పూర్తిస్థాయిలో పనులు చేపట్టారు.

పగుళ్లు వచ్చినా...

రూ.19.50 లక్షలతో బాలసదనం భవనాన్ని నిర్మించారు. ఇందులో రెండు పెద్దగదులతో పాటు మరో గదిని నిర్మించారు. మూత్రశాలలు, శౌచాలయాలు సైతం నిర్మించారు. భవనంలో ఓ శౌచాలయానికి పగుళ్లు ఏర్పడ్డాయి. విద్యార్థినులు పడుకునే గదిలో వారు ఏర్పాటు చేసుకునే ట్రంక్‌పెట్టెల దిమ్మెకు పగుళ్లు ఏర్పడి కిందకు ఒంగిపోతోంది. భవనం బయట కిటికి వద్ద పగుళ్లు వచ్చాయి. వీటిపైనే అధికారులు రంగులు వేయించి కనబడకుండా జాగ్రత్తలు పడ్డారు. ఓ గదిలో గోడకు తేమ ఏర్పడింది. కిటికీలకు వేసిన దోమతెర చిరిగిపోయింది. రెండేళ్ల క్రితం ఉపసభాపతి భవనానికి పగుళ్లు వచ్చిన విషయాన్ని పరిశీలించి ఆగ్రహం వ్యక్తం చేసినా పంచాయతీరాజ్‌శాఖ అధికారుల తీరులో మార్పురాలేదు.

మరమ్మతులు చేయిస్తాం

– పాండురంగారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఏఈ

చాలా ఏళ్లకిందట భవనం నిర్మించడం వల్ల పగుళ్లు ఏర్పడ్డాయి. ఇన్ని రోజులు వాడలేదు. భవనం అంటే పగుళ్లు ఏర్పడతాయి. రంగులు వేసే సమయంలో కొంత వరకు చేశాం. మరోసారి పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం.

నాటకుండానే ఎండిపోతున్నాయి..!


గజగట్లపల్లి నర్సరీలో నిర్వహణ లేక ఎండిపోయిన మొక్కలు


చిన్నశంకరంపేటలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో ఇలా..

న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం పథకం క్షేత్రస్థాయిలో కొంతమంది నిర్లక్ష్యంతో నీరుగారిపోతోంది. నర్సరీల నుంచి తీసుకొచ్చిన వాటిని కొందరు అలాగే ఓ మూలకు పడేయడం గమనార్హం. చిన్నశంకరంపేటతో పాటు వివిధ గ్రామాల్లో అధికారులు ఇంటింటికీ అయిదేసి మొక్కలు పంపిణీ చేశారు. చాలామంది ఆ మొక్కలను నాటకుండా అలానే వదిలేశారు. విలువైన పండ్ల మొక్కలు కొన్నిచోట్ల నాటకుండానే ఎండిపోతున్నాయి. మరోవైపు నర్సరీల్లో ఉన్నవి సైతం నిర్వహణ కొరవడడంతో చనిపోతున్నాయి. చిన్నశంకరంపేట మండలంలో ఉపాధి పథకంలో మూడు, అటవీ శాఖ పరిధిలో మరో నాలుగు నర్సరీలు ఉన్నాయి. ఉపాధి పథకంలో మొదటి విడత 50 వేల చొప్పున మొక్కల పెంపకం చేపట్టగా, వీటిలో 30 వేలకు పైగా ఎండిపోయాయని అధికారులే చెబుతున్నారు. మండలంలో 8 లక్షల వరకు నాటించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకోగా ఆయా నర్సరీల్లో 7 లక్షలకు మించిలేవు. వీటిలోనుంచి ఇప్పటి వరకు మూడు లక్షలకు పైగా నాటామని అధికారులు అంటున్నారు. ఇటు అధికారుల పర్యవేక్షణ లోపం, నర్సరీల నుంచి, అధికారుల ద్వారా మొక్కలు అందుకున్న ప్రజలు, రైతులు పలుచోట్ల వాటిని నాటకుండా పడేయడంతో చనిపోయాయి. పంపిణీ చేసిన మొక్కలన్నీ నాటినట్లుగా అధికారులు నివేదికలో రాసి వేలు, లక్షల మొక్కలు నాటామని అంటున్నారు. క్షేత్రస్థాయిలో చూస్తే ఆ మొక్కల జాడ కనిపించడం లేదు. ఇకనైనా అధికారులు పంపిణీ చేసిన మొక్కలన్నీ నాటి సంరక్షించేలా జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.


చిన్నశంకరంపేటలోని ఓ ఇంటి వద్ద

సదుపాయాలను సద్వినియోగం చేసుకోండి


విద్యార్థినుల నృత్య ప్రదర్శన

సిద్దిపేట టౌన్: ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి (డీఐఈవో) నాగమునికుమార్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల స్వాగతోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ విద్యార్థినులు జూనియర్లను ఘనంగా స్వాగతించారు. ఆటపాటలతో అలరించారు. సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. అనంతరం జిల్లా ఇంటర్ విద్యాధికారి మాట్లాడుతూ.. విద్యార్థినులు చదువుతో పాటు అన్ని రంగాల్లో మెరుగైన ప్రతిభ కనబర్చాలన్నారు. లక్ష్యంతో చదివితే తప్పక విజయం దరిచేరుతుందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో అన్ని రకాల వసతులు ఉన్నాయని, మంచి స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. నిరంతర శ్రమ, పట్టుదలతో లక్ష్యాలను సులువుగా చేరుకోవచ్చని వివరించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ శివకుమార్, అధ్యాపకులు సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, దయాకర్, సుజాత తదితరులు పాల్గొన్నారు.

కాల్వల నిర్మాణానికి 606 ఎకరాలు

నర్సాపూర్: కాళేశ్వరం ప్రాజెక్టు ప్రధాన కాల్వల నిర్మాణానికి సంబంధించి నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో మూడు మండలాలకు చెందిన 731 మంది రైతుల నుంచి 606.11 ఎకరాలు సేకరించడానికి నిర్ణయించామని స్థానిక ఆర్డీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నర్సాపూర్ మండలంలో తుజాల్‌పూర్, ఖాజీపేట, చిన్నచింతకుంట, మంతూరు, రెడ్డిపల్లి అయిదు గ్రామాలకు చెందిన 532 మంది రైతుల నుంచి 478 ఎకరాలు సేకరిస్తామన్నారు. కౌడిపల్లి మండలంలో వెంకటాపూర్, గ్రామంలో 120 మంది రైతుల నుంచి 50.06 ఎకరాలు సేకరించనున్నట్లు చెప్పారు. శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి, కొంతాన్‌పల్లి గ్రామాలకు చెందిన 79 మంది రైతుల నుంచి 77.32 ఎకరాలను సేకరిస్తామని వివరించారు. వీరికి ఎలాంటి అభ్యంతరాలున్నా చేగుంట మార్గంలోని బాలాజీ ఫంక్షన్‌హాలులో గురువారం నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరు కావాలన్నారు.

మెదక్

బాధితులకు ఆర్థిక సాయం అందజేత

హవేలిఘణపూర్: మండల పరిధిలోని సర్దన గ్రామానికి చెందిన వడ్డె నర్సయ్య గుడిసె వారం క్రితం దగ్ధం అవడంతో అతనికి డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి రూ. పది వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం గ్రామంలో ఇటీవల నిర్మించిన రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ఆలయానికి మైక్‌సెట్ బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు కొరవడిన ప్రహరీ

చిన్నశంకరంపేట: మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలోని అంబాజిపేట, కామారం, బాగీర్తిపల్లి, రుక్యాతండా, గవలపల్లి, జంగరాయి, కామారం, మిర్జాపల్లి గ్రామాల పరిధిలోని పలు గిరిజన తండాల్లోని పాఠశాలల ఆవరణలకు ప్రహరీలు లేక పశువులు, మేకలు లోపలికి ప్రవేశిస్తున్నాయని వాపోతున్నారు. హరితహారం కార్యక్రమంలో విద్యార్థులు ఆవరణలో నాటిన మొక్కలను పశువులు, మేకలు తినేస్తున్నాయని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తెలిపారు. ప్రహరీల నిర్మాణానికి నిధులు కేటాయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సా...గుతున్న వంటగదుల నిర్మాణం

అందుబాటులోకి రాక ఇబ్బందులు ● నిర్మాణానికి ముందుకు రాకపోవడమే అసలు సమస్య

న్యూస్‌టుడే, రామాయంపేట

రామాయంపేట పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో నెలరోజుల క్రితం వంట గది నిర్మాణ పనుల ప్రారంభం కోసం స్థల పరిశీలన చేశారు. అక్కడ ఉన్న చెట్టును కొట్టివేశారు. పాఠశాలలో ఆ చెట్టుకిందే వంట చేసేవారు. ప్రస్తుతం చెట్టులేక, వంట గది నిర్మాణం కాక ఆరుబయట వంట నిర్వహిస్తూ ఇబ్బందులు పడుతున్నారు.

వంటగదుల మంజూరుతో ఇబ్బందులు తీరతాయని భావించినా నేటికీ ప్రారంభానికి నోచుకోకపోవడంతో నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆరుబయటే అష్టకష్టాలు పడుతున్నారు. రామాయంపేట, నిజాంపేట మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 83 ఉన్నాయి. వీటిలో సుమారు 7600 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి మధ్యాహ్న భోజన పథకం కింద పాఠశాలల్లోనే వంటావార్పు చేపడుతున్నారు. అయితే వంట నిర్వహణకు కొన్ని పాఠశాలల్లో వంటగదులు లేవు. పాఠశాల ఆవరణల్లోని పాత గదులు, చెట్లకిందే వంట వండుతున్నారు. వర్షం కురిసిన సమయంలో నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో 43 పాఠశాలలకు వంటగదులు మంజూరు చేశారు. అందులో సగానికి పైగా నేటికీ ప్రారంభం కాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు.



బాలికల ఉన్నత పాఠశాలలో ఆరుబయట వంట



నార్లాపూర్‌లో తరగతి గదిలో వంట

43 పాఠశాలలకు మంజూరు

రామాయంపేట, నిజాంపేట మండలాల్లోని 83 పాఠశాలల్లో గతంలో కొన్ని పాఠశాలలకు వంటగదులు లేకపోవడంతో గత్యంతరం లేక ఆరుబయట వంట చేసేవారు. 43 పాఠశాలలకు వంటగదులు మంజూరుకావడంతో ఇబ్బందులు తీరతాయనుకున్న నిర్వాహకులకు నిరాశే మిగిలింది. కల్వకుంట, దామరచెరువు, డి.ధర్మారం, రామాయంపేట, కాట్రియాలలో మొత్తం 14 మాత్రమే ప్రారంభం కాగా మిగిలినచోట ప్రారంభానికి నోచుకోకుండా పోయాయి. దీంతో ఆరుబయటే కానిస్తున్నారు. వంట సమయంలో చెట్ల నుంచి రాలిన ఆకులు, మైదానం, పాత గదుల్లోని దుమ్ము వాటిపైకి చేరుతున్నాయి. దీనికితోడు వర్షం కురిసిన సమయంలో నిర్వాహకుల తంటాలు వర్ణణాతీతం. వంట వండే సమయంలో సమీపంలోని తరగతి గదుల్లో ఉన్న విద్యార్థులు పొగతో ఇబ్బందులు పడుతూ చదువుపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు.

నిధులు మంజూరు కాక...

గతంలో కంటే ఎక్కువ నిధులు కేటాయించడంతో గదులు నిర్మించడానికి మంచి అవకాశం కలిగింది. గతంలో రూ.75 వేలు కేటాయించగా ప్రస్తుతం పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధులిస్తున్నారు. 200 కంటే తక్కువ విద్యార్థులున్న పాఠశాలలకు రూ.2 లక్షలు, 200 పైగా ఉన్న పాఠశాలలకు రూ.2.5 లక్షలు కేటాయించారు. దీని ప్రకారం మండలంలోని కేవలం రెండు పాఠశాలలకు మాత్రం రూ.2.5 లక్షలు కేటాయించారు. నిధులు కేటాయించినప్పటికీ ఇంకా మంజూరు మాత్రం రాలేదు. దీంతో పనులు చేపట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. నిర్మాణ పనులు కొనసాగుతున్న వాటికి సైతం బిల్లులు అందకపోవడంతో మిగతా చోట్ల నిర్మాణాలు చేపట్టడానికి వెనకడుగు వేస్తున్నారు. కేటాయించిన నిధులు మంజూరు చేసి నిర్మాణాలు పూర్తి చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

త్వరగా పూర్తి చేయాలి

– కళావతి, నిర్వాహకురాలు



వంటగది లేక చాలా ఏళ్లుగా ఆరుబయటే వంట చేస్తున్నాం. ప్రస్తుతం వంటగది మంజూరైందని తెలిసి సంతోషపడ్డాం. కానీ నేటికీ ప్రారంభం కాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. నిర్మాణ స్థలంలో నీరు నిలవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నిర్మాణం పూర్తి చేస్తే మేలు.

టీకాలతో రోగాలు దూరం



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ తదితరులు

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: చిన్నారులు ఆరోగ్యంగా ఉండాలంటే ప్రభుత్వం పంపిణీ చేసే రుబెల్లా టీకాను వేయించాలని మెదక్ ఎంపీపీ లక్ష్మి తెలిపారు. బుధవారం మండలంలోని శివ్వాయిపల్లి పాఠశాలలో విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ టీకాలు వేయడం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ ఛైర్మన్, విద్యార్థులు పాల్గొన్నారు.

సామూహిక సెలవు కావాలి



హెచ్‌ఎంకు వినతిపత్రం ఇస్తున్న ఉపాధ్యాయులు

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: మండలంలోని మక్తభూపతిపూర్ హైస్కూల్ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న సెలవు మంజూరు చేయాలని కోరుతూ హెచ్‌ఎంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాత పింఛన్ సాధన కోసం తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పింఛన్ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు సెప్టెంబర్ 1నాడు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శేఖర్, సిద్దిరాములు, లింగగౌడ్, ఉమాదేవి ఉన్నారు.

యువకుల శ్రమదానం



శ్రమదానం చేస్తున్న యువకులు

రామాయంపేట: పట్టణంలోని అంబేడ్కర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో సభ్యులు శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో మొలిచిన పిచ్చిమొక్కలను, గడ్డిని తొలగించి శుభ్రం చేశారు. సభ్యులు రాజయ్య, స్వామి, బాలు, నాగప్రశాంత్, విన్నుబాబు, శ్రీకాంత్, కళ్యాణ్, సురేందర్, అభిలాష్ తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

హవేలిఘణపూర్: మండలకేంద్రం హవేలిఘణపూర్ గ్రామ శివారులో ఉన్న జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను జిల్లా కన్వీనర్ తిరుపతిరెడ్డి అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వండిన ఆహారాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం ఆహారాన్ని పిల్లలకు అందించనందుకు, సరైన పారిశుధ్యం లేనందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణమూర్తిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబ్బంది పనితీరుపై నివేదికను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు. డిప్యూటీ వార్డెన్‌గా శిరీషను నియమించినట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమాధికారి సుధాకర్, మురళి తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న జిల్లా కన్వీనర్ తిరుపతిరెడ్డి

రైతు సంక్షేమానికి కృషి

మెదక్ కలెక్టరేట్: రైతు సంక్షేమానికి పాటుపడతామని మెదక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఛైర్మన్ అధ్యక్షతన పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో రూ.82.25లక్షలు, ఏప్రిల్‌లో రూ.38.67లక్షలు, మేలో రూ.1.33కోట్లు ఆదాయం లభించిందని తెలిపారు. ఉల్లిగడ్డల గోదాం స్థలంలో రూ.1.20 కోట్లతో దుకాణ సముదాయం నిర్మించనున్నట్లు, కొల్చారంలో నాబార్డ్ ద్వారా నిర్మించిన గోదాంలకు దారి లేదని అక్కడి రైతుల నుంచి భూమిని కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. యార్డు ఆవరణలో ఎల్ఈడీ దీపాలను బిగించినట్లు చెప్పారు. మార్కెట్ కమిటీ నిధులతో మేజర్ గ్రామ పంచాయతీల్లో రైతుల వ్యవసాయ ఉత్పత్తులను ఆరబెట్టేందుకు ఫ్లాట్‌ఫాంలను నిర్మించాలని సమావేశంలో నిర్ణయించినట్లు తెలిపారు. గత రబీలో ధాన్యం ఎక్కువగా పండడంతో వాటి నిల్వకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, వెల్దుర్తి, హవేలిఘణపూర్ మండలాల్లో 10వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంలను నిర్మించనున్నట్లు కృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక మార్కెట్‌యార్డులో నిర్మించిన గోదాంలకు సీసీరోడ్డు వేయనున్నట్లు చెప్పారు. మెదక్‌లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సమావేశంలో తీర్మానించినట్లు వివరించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ కృష్ణగౌడ్, డైరెక్టర్లు శంకర్, సీతారామరావు, దుర్గేశ్, రాజగౌడ్, భిక్షపతిరెడ్డి, లావణ్యానాగేశ్వర్, జిల్లా మార్కెటింగ్ మేనేజర్ చౌదరిరెడ్డి, మార్కెట్‌కమిటీ కార్యదర్శి మల్లేశం పాల్గొన్నారు.



మార్కెట్ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఛైర్మన్, సభ్యులు

నేడు టీశాట్ ఛానల్ ప్రారంభం

మెదక్ కలెక్టరేట్: జిల్లా గ్రంథాలయంలో గురువారం టీశాట్ ఛానల్‌ను ప్రారంభించనున్నట్లు గ్రంథపాలకుడు కిషన్‌గౌడ్ తెలిపారు. మధ్యాహ్నం రెండుగంటలకు జరిగే కార్యక్రమానికి పురపాలిక అధ్యక్షులు మల్లికార్జున్‌గౌడ్, ఏఎంసీ ఛైర్మన్ కృష్ణారెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు.

దూరవిద్యకు దరఖాస్తుల ఆహ్వానం

రామాయంపేట: దూరవిద్యలో 2017-18 విద్యా సంవత్సరానికి గానూ పది, ఇంటర్‌లో చేరే అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమన్వయకర్త శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వివరాలకు 9908571019 నెంబరులో సంప్రదించాలన్నారు.

గణనాథులు వచ్చేశారు

మెదక్: వినాయక చవితి పర్వదినం సమీపించడంతో ఉత్సవ నిర్వాహకులు వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొందరు స్థానికంగానే వినాయక ప్రతిమలను కొనుగోలు చేస్తుండగా పెద్దసైజు ప్రతిమలను ప్రతిష్ఠించేవారు హైదరాబాద్ నుంచి తీసుకొస్తున్నారు. బుధవారం స్థానిక గోల్కొండ వీధికి చెందిన ఉత్సవ నిర్వాహకులు 15 అడుగుల ఎత్తున్న గణనాథుడి ప్రతిమను హైదరాబాద్ నుంచి తీసుకొచ్చారు. దానిని మార్కెట్ కమిటీ కమాన్ పక్కనున్న ఎల్లమ్మ గుడి వద్ద ప్రతిష్ఠించనుండగా లారీలో నుంచి కిందకు దించి ఆలయం వద్ద పెట్టేందుకు క్రేన్‌ను వినియోగించారు.

మెదక్

నేడు ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం


మెదక్: ఉమ్మడి మెదక్ మండలంలోని అన్ని ఉపాధ్యాయ సంఘాలతో గురువారం సమన్వయ సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి నీలకంఠం తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించడం, ఉపాధ్యాయుల సర్వీసు వివరాలు, సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాల గురించి చర్చించనున్నట్లు తెలిపారు. మెదక్, హవేలిఘణపూర్ మండలాలకు సంబంధించిన అన్ని ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హాజరు కావాలని కోరారు.

ప్రభుత్వ వైద్యం.. ప్రజలకు దూరం

ఉపకేంద్రాలకు కొరవడిన భవనాలు

న్యూస్‌టుడే, చిన్నశంకరంపేట

ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించడానికి ఓ పక్క ప్రభుత్వం కోట్లాది నిధులు వెచ్చించి సౌకర్యాలు సమకూరుస్తుండగా క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి మారడం లేదు. ఉమ్మడి మండలంలోని 20 గ్రామ పంచాయతీల్లో పది వైద్య ఉప కేంద్రాలున్నాయి. మండల కేంద్రమైన చిన్నశంకరంపేటలోని ఉపకేంద్ర భవనం మూడేళ్లుగా మూతపడి ఉంది. భవనం శిథిలావస్థకు చేరడంతో ప్రజలు అందులోకి రావడానికి భయాందోళన వ్యక్తం చేయగా సిబ్బంది భవనాన్ని మూసివేశారు. దీంతో మండల కేంద్రంలోని ప్రజలకు స్థానికంగా ఉచిత వైద్యం దూరమైంది. ఇక్కడ నిరుపేద రోగులు సైతం ప్రైవేటు


గవలపల్లిలో వైద్యశాల, సిబ్బంది నివాస భవనాలు వృథా


చిన్నశంకరంపేటలో శిథిల భవనం

ఆసుపత్రులను ఆశ్రయించి వ్యయప్రయాలసకు గురవుతున్నారు. పట్టణానికి కిలోమీటర్ దూరంలో ఉన్న ప్రధాన వైద్యశాలకు వృద్ధులు, బాలింతలు, గర్భిణులు వెళ్లలేక ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ భవనానికి మరమ్మతులు చేపట్టి వైద్య సేవలను పునరుద్ధరించాల్సిన అవసరముంది. మండలంలోని గవలపల్లి, అంబాజిపేట తదితర గ్రామాల్లో రూ.లక్షలు వెచ్చించి వైద్య భవనాలతో పాటు సిబ్బంది నివాస భవనాలు నిర్మించారు. సకల సౌకర్యాలున్నా ఈ గ్రామాల్లో సిబ్బంది స్థానికంగా ఉండకపోవడంతో భవనాలు వృథాగా మారాయి. మరో ఏడు గ్రామాల్లో అసలు భవనాలు లేక ఇటు రోగులు, అటు వైద్యసిబ్బంది పడరాని పాట్లు పడుతున్నారు. అంగన్‌వాడీలు, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామ చావిడిల్లో వైద్యసేవలు అందించాల్సి వస్తోందని వాపోతున్నారు.

104 వాహన సిబ్బంది సైతం వారి సేవలను వాహనంలోనే అందించాల్సి వస్తోంది. మండలంలోని మిగిలిన గ్రామాల ఉపకేంద్రాలకు సొంత భవనాలు, సిబ్బంది నివాస భవనాలు నిర్మించాలని, సిబ్బంది స్థానికంగా ఉండేలా చర్యలు తీసుకుని వైద్య సేవలు సక్రమంగా అందేలా చూడాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాతినిధులు కోరుతున్నారు.

భవనాలు నిర్మించాలని ప్రతిపాదించాం

– సవిత, స్థానిక వైద్యాధికారిణి

అన్ని గ్రామాల్లో వైద్య ఉపకేంద్రాలకు సొంత భవనాలు నిర్మించాలని కోరుతూ గతంలో ప్రతిపాదనలు పంపించాం. నివాస భవనాలు ఉన్నచోట సిబ్బంది స్థానికంగా ఉండేలా చూస్తాం. ప్రస్తుతం కొనసాగుతున్న రుబెల్లా టీకా మందు పంపిణీ అనంతరం ఈ దిశగా చర్యలు తీసుకుంటాం.


అంబాజిపేటలో భవనాలు వృథా

మరమ్మతులు చేయించండి


గుంతలమయమైన రోడ్డు

చిన్నశంకరంపేట: మండల కేంద్రమైన చిన్నశంకరంపేట నుంచి జంగరాయి, చందాపూర్, మరోవైపు సూరారం, ధరిపల్లి గ్రామాలవైపు వెళ్లే ప్రధాన తారురోడ్లు ధ్వంసమై గుంతలమయమయ్యాయి. దీనికి తోడు రోడ్లకు ఇరువైపులా ఉన్న మలుపులు, పురాతన బావుల గుంతలు ప్రమాదకరంగా మారాయని ప్రయాణికులు, వాహనచోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామాల వైపు బస్సు సౌకర్యం లేక గ్రామాలకు చెందిన ప్రజలు ఆటోలను ఆశ్రయిస్తున్నారు. ఎదురుగా మరో వాహనం వచ్చినప్పుడు రోడ్డు పక్కన గుంతల్లో పడిపోయి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్ల మరమ్మతులు చేపట్టడంతో పాటు పురాతన వ్యవసాయ బావులను పూడ్చి వేయించాలని ప్రయాణికులు, ప్రజలు, వాహనచోదకులు కోరుతున్నారు.

పాఠశాలలో మట్టి గణపతుల తయారీ

రామాయంపేట: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులు మట్టి గణపతులు తయారు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థుల్లో పర్యావరణంపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో మట్టిగణపతులు తయారు చేయించినట్లు పేర్కొన్నారు. ఇక్కడ తయారుచేసిన ప్రతిమలనే వినాయకచవితి రోజున ఇళ్లలో పూజించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సుమారు 30 మట్టి గణపతులు తయారుచేశారు. నాగరాణి, ఉమారాణి, ఉమాదేవి, సీఆర్పీ రాజు పాల్గొన్నారు.


మట్టి గణపతులు తయారుచేస్తున్న విద్యార్థినులు

సేంద్రియ సాగుపై అవగాహన

మెదక్ అర్బన్, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రాజ్‌పల్లి శివారులో ఉన్న వరిపొలాలను మెదక్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకురాలు మనోహర పరిశీలించారు. అమృతఫలంలో భాగంగా ఆమె సేంద్రియ సాగు గురించి అవగాహన కల్పించడంలో భాగంగా అజొల్ల వల్ల కలిగే ఉపయోగాలు వివరించారు. ఈ అజొల్ల అనేది వాతావరణంలో ఉన్న నత్రజనిని స్వీకరించి దానిని వరిపైరుకి అందిస్తుంది. ఇది పొలంలో కలుపు పెరగకుండా నిరోధిస్తుంది. సూడోమోనజ్ ఉపయోగించే విధానం వివరిస్తూ వరిపొలంలో సూడోమోనజ్ వాడడం వల్ల వరి వేర్ల ద్వారా వచ్చే తెగులును అరికట్టవచ్చని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సందీప్, శేఖర్, రైతు ఆంజనేయులు తదితరులు ఉన్నారు.


సేంద్రియ విధానాన్ని పరిశీలిస్తున్న మనోహర

పాఠశాలకు సమకూరిన తరగతి గదులు


తరగతి గదిలో డీఈవో, దాతలు, గ్రామస్థులు

పాపన్నపేట: దాతల సాయంతో నిర్మించిన తరగతి గదులను బుధవారం ప్రారంభించారు. పాపన్నపేట మండల పరిధి లింగాయిపల్లి-చీకోడ్ గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 405 మంది విద్యార్థులు ఉన్నారు. తరగతుల నిర్వహణకు సరిపడా గదులు లేకపోవడం సమస్యగా మారింది. పాత భవనం శిథిలావస్థకు చేరడంతో ఏ క్షణాన కూలి ప్రమాదం సంభవిస్తుందోననే భయంతో చెట్ల కింద తరగతులు నిర్వహించేవారు. ఉపాధ్యాయుల చొరవ, గ్రామస్థులు, దాతల సహకారంతో ఐదు అదనపు తరగతి గదులు నిర్మించారు. గురువారం దేవేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన తరగతి గదులను ప్రారంభించారు. డీఈవో సరోజినీ దేవి హరితహారంలో భాగంగా ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐకమత్యంతో సమస్యను పరిష్కరించి అందరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి జైపాల్‌రెడ్డి, ఎస్ఎంసీ ఛైర్మన్ అంజయ్య, తెరాస మండల అధ్యక్షులు ప్రశాంత్‌రెడ్డి, ఏడుపాయల దేవస్థాన పాలక మండలి ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

21 మందికి జాతీయ ప్రతిభా పురస్కారాలు

మెదక్: కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఇటీవల ప్రకటించిన జాతీయ ప్రతిభా పురస్కారాలకు మెదక్ సిద్ధార్థ ఆదర్శ జూనియర్ కళాశాలకు చెందిన 21 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రవీందర్ తెలిపారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో అత్యధిక మార్కులు సాధించిన దీపిక, దివ్యబాల, సాయిప్రియ, నాగదివ్య, శ్రేయ, స్వాతి, సుష్మ, రాజు, ప్రవళ్లిక, నవీన్‌కుమార్, తబస్సుమ్ సుల్తానా, సుధ, అంజుమ్, శ్వేత, శిరీష, మౌనిక, సంధ్య, శ్వేత, వందన, డెబోరా, మల్లేశం ప్రతిభ పురస్కారాలకు ఎంపికయ్యారని వివరించారు. వీరికి డిగ్రీలో మూడేళ్లపాటు ఏడాదికి రూ.10 వేల చొప్పున, పీజీలో రెండేళ్లపాటు ఏడాదికి రూ.20 వేల చొప్పున ఉపకార వేతనాలు అందుతాయని తెలిపారు. ప్రతిభ పురస్కారాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ చౌదరి, ప్రిన్సిపల్ రవీందర్ అభినందించారు.

‘పేరు తొలగించండి’

మెదక్ కలెక్టరేట్: పట్టణంలో 27వ వార్డులోని బుడగజంగాల కాలనీలో పార్క్ చుట్టూ ప్రహరీ నిర్మాణానికి శిలాఫలకంపై బెగ్గర్స్‌కాలనీ అని రాసి ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని మున్సిపల్ మాజీ ఛైర్మన్, స్థానిక వార్డు కౌన్సిలర్ బట్టి జగపతి అన్నారు. వాడుకలో బుడగజంగాల కాలనీ పేరుతో పిలుస్తారని, గురువారం శంకుస్థాపన చేయనున్నారని, ఆలోపు పేరు మార్చాలని డిమాండ్ చేశారు.

ఖరీఫ్‌లోనూ తప్పని తాగునీటి తిప్పలు

మడూర్, చిన్నశంకరంపేట, న్యూస్‌టుడే: ఖరీఫ్ కాలం కొనసాగుతున్నా తాగునీటి సమస్య తీరక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని చిన్నశంకరంపేట మండలం మడూర్ పంచాయతీ పరిధిలోని వెంకట్రావుపల్లి, కుర్మాపల్లి గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు గ్రామాలకు ఒకే రక్షిత మంచినీటి పథకం ఉండడం, అది కూడా తరచూ పని చేయకపోవడం, పథకానికి నీటిని అందించే బోరుబావుల్లో నీటిమట్టం పడిపోవడం వంటి కారణాలు తమకు శాపంగా మారాయని వాపోతున్నారు. మరోపక్క పథకం ట్యాంకు నుంచి గ్రామంలోని కుళాయిలకు, బోరుబావి నుంచి ట్యాంకులోకి నీటిని సరఫరా చేసే పైపులైన్లు పలుచోట్ల ధ్వంసమయ్యాయని అన్నారు. దీంతో వ్యవసాయ బావులను ఆశ్రయించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. అదనపు రక్షిత మంచినీటి పథకం నిర్మించడంతో పాటు ధ్వంసమైన పైపులైన్లు పునరుద్ధరించాలని, అదనపు బోరుబావులు తవ్వించి సమస్య పరిష్కరించాలని ఇరు గ్రామాల ప్రజలు, మహిళలు కోరుతున్నారు.


వెంకట్రావుపల్లిలో వ్యవసాయ బావులను ఆశ్రయించిన మహిళలు

‘వసతి గృహాల్లో నాణ్యత లేని ఆహారం’

హవేలిఘణపూర్: మండల కేంద్రం హవేలిఘణపూర్‌లో ఉన్న జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలను తెలంగాణ విద్యార్థి పరిషత్తు జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్ పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని, పురుగులతో కూడిన బియ్యాన్ని వండుతున్నారని, తక్కువ పాలతో ఎక్కువ మందికి సరిపెడుతున్నారని ప్రధానోపాధ్యాయుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

పాపన్నపేట: మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి సరోజినిదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల రికార్డులను పరిశీలించి, త్రీ ఆర్స్ కార్యక్రమ నిర్వహణను చూసి బృందాల చదువును ఆరా తీశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారితో తెలుగు పుస్తకాన్ని చదివించారు. లిటిల్ టీచర్-లిటిల్ లీడర్ కార్యక్రమ అమలును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ తరగతుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. చదువును కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి అత్యధిక మార్కులు సాధించాలన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే మనకంటూ ఓ లక్ష్యాన్ని నిర్దేశించుకొని ఆ దిశగా కృషి చేయాలని సూచించారు. ఆరో తరగతి విద్యార్థులతో హిందీ, ఎక్కాలు చదివించారు. ప్రధానోపాధ్యాయులు సూర్యకళ, ఉపాధ్యాయులు అంజాగౌడ్, రమేష్ చౌదరి, రాజ్‌కుమార్, శ్రీధర్‌రెడ్డి, వీరేశం, దర్శన్, రాజు, శశికుమార్, సత్యనారాయణ ఆమె వెంట ఉన్నారు.



పదో తరగతి విద్యార్థులను చదివిస్తున్న డీఈవో

సేంద్రియ సాగును పెంపొందించడమే లక్ష్యం

మెదక్ జిల్లా ఇన్‌ఛార్జి వ్యవసాయాధికారి పరశురాం

పెద్దశంకరంపేట: జిల్లాలో సేంద్రియ సాగును పెంపొందించడమే లక్ష్యంగా రైతులను ప్రోత్సహిస్తున్నామని మెదక్ జిల్లా ఇన్‌ఛార్జి వ్యవసాయ అధికారి పరశురాం పేర్కొన్నారు. బుధవారం ఆయన పెద్దశంకరంపేట, మల్కాపురం శివార్ల పరిధిలో అమృతఫలం పథకంలో భాగంగా సేంద్రియ విధానంలో రైతులు సాగుచేసుకున్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఖరీఫ్ సీజన్‌లో అమృతఫలం ద్వారా 470 మంది రైతులను ఎంపిక చేసి వారితో సేంద్రియ సాగు పద్ధతిలో పంటలు వేయించామన్నారు. జిల్లాలో మొత్తం 526 ఎకరాల్లో వరి, మినుము, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేశారన్నారు. వీరికి జూన్ నెలలో 12 నుంచి 15 వరకు మొదటి విడత శిక్షణ ఇచ్చామని, మళ్లీ ఈ నెల చివర్లో రెండో విడత శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో మొత్త సాగు విస్తీర్ణం 94,017 హెక్టార్లు ఉండగా ఇప్పటి వరకు 78,420 హెక్టార్లలో పంటలు సాగయ్యాయన్నారు. ఈ నెలాఖరు వరకు వరినాట్లు వేసుకోవచ్చని ఆయన సూచించారు. ఈ సందర్భంగా రైతులకు వేపకషాయం తయారీ విధానంపై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఏఓ రత్న, ఏఈఓలు స్వాతి, సావిత్రి, జ్యోత్స్న తదితరులు ఉన్నారు.



మల్కాపురం శివారులో పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

జీవితం విలువైనది

సిద్దిపేట టౌన్: యువత మత్తు బారినపడి విలువైన జీవితాన్ని అగమ్యగోచరంగా మార్చుకోవద్దని అధ్యాపకురాలు సువర్ణాదేవి సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఐసీసీ, డబ్ల్యూఈసీ (అంతర్గత ఫిర్యాదులు కమిటీ, మహిళా సాధికారిత విభాగం) ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆమె మాట్లాడుతూ.. సమస్యలు ఎదురైనపుడు ఇంట్లో పెద్దవారితో లేదా కళాశాలలో అధ్యాపకులతో పంచుకోవాలన్నారు. తద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. ఒంటరిగా మదనపడి కుంగిపోవద్దన్నారు. విభాగం కన్వీనర్ రచన, అధ్యాపకులు భవాని మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమన్నారు. కమిటీ సభ్యులు అనురాధ, శైలజ, రమణి, నిర్మలాకుమారి, వసంతలక్ష్మి, అర్చన, దీపిక, వెంకటలక్ష్మి, సుగుణమ్మ, లక్ష్మి, రేణుక ఉన్నారు.

CLASSIFIEDS

లక్ష్యాలు నిర్దేశించుకోవాలి

జిల్లా బీసీ సంక్షేమాధికారి రాంరెడ్డి

సిద్దిపేట, న్యూస్‌టుడే: లక్ష్యాలు నిర్దేశించుకొని వాటిని చేరేందుకు ప్రణాళికబద్ధంగా కృషి చేయాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి రాంరెడ్డి తెలిపారు. సిద్దిపేటలో బీసీ కళాశాల వసతిగృహం విద్యార్థులకు 'కెరీర్ గైడెన్స్, తెలంగాణ చరిత్రపై' బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంచుకున్న కోర్సు ఆధారంగా కెరీర్ దివ్యంగా ముందుకు సాగేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఆ రంగంలో ఏ స్థాయికి చేరాలనుకుంటున్నారు... దానికి ఎలాంటి కసరత్తు చేయాలి... అనే లక్ష్యాన్ని నిర్ణయించాలన్నారు. పోటీ విపరీతంగా పెరిగిన క్రమంలో ప్రణాళికపాటిస్తేనే విజయం దాసోహం అవుతుందన్నారు. ఎస్సీ సంక్షేమాధికారి చరణ్‌దాస్, డిగ్రీ కళాశాల గ్రంథపాలకుడు దుర్గాప్రసాద్ తెలంగాణ చరిత్రపై కూలంకషంగా వివరించారు. దీన్ని సమగ్రంగా అధ్యయనం చేయాల్సిన తీరు వివరించారు. కార్యక్రమంలో అధ్యయన కేంద్రం డైరెక్టర్ రాములు, కోఆర్డినేటర్ శ్రీనివాస్‌రెడ్డి, వసతిగృహ సంక్షేమాధికారులు రంగారెడ్డి, పున్నమ్మ పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా బీసీ సంక్షేమాధికారి రాంరెడ్డి



కమిషన్ ప్రతులను దహనం చేస్తున్న పీడీఎస్‌యూ నేతలు

తప్పుడు నివేదికలు తగవు: పీడీఎస్‌యూ

సిద్దిపేట అర్బన్: రోహిత్ వేముల వ్యక్తిగత కారణాలతోనే చనిపోయాడంటూ రూపన్ వాలా కమిషన్ నివేదిక ఇవ్వడం సిగ్గుచేటని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్ అన్నారు. సిద్దిపేటలో బుధవారం రూపన్‌వాలా నివేదిక ప్రతులను దహనం చేశారు. హెచ్‌సీయూ వీసీ అప్పారావు వేధింపుల వల్లే రోహిత్ ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. వ్యక్తిగత కారణాలతోనే రోహిత్ చనిపోతే కేంద్ర మంత్రి స్మృతి ఇరానీని మానవ వనరుల శాఖ నుంచి ఎందుకు తప్పించారో కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ, భాజపాలే రోహిత్‌ను బలి తీసుకున్నాయని ఆరోపించారు. పునర్విచారణ చేపట్టి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో, పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు రవి, తిరుపతి, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

కొత్త కోర్సులతో ఎన్నో ప్రయోజనాలు

సిద్దిపేట, న్యూస్‌టుడే: ఇంటర్‌లో ఒకేషనల్ విభాగాన్ని బలోపేతం చేయడంతో పాటు కొత్త కోర్సులు ప్రవేశపెడతామని ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ప్రకటనతో యువతకు మేలు జరుగుతుందని తెలంగాణ ఒకేషనల్ జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.మోహన్‌రెడ్డి తెలిపారు. సిద్దిపేటలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఈ కోర్సులు చేసిన వారికి ఉద్యోగాలు కల్పించే విషయంలో ఉన్న అవరోధాలు అధిగమించేందుకు కమిటీ ఏర్పాటు చేయనుండటం కూడా ఆహ్వానించదగిన పరిణామం అన్నారు. అప్రెంటీస్ మేళా ఏర్పాటు చేయాలన్నారు.

'ముఖ్యమంత్రి రైతు మిత్రుడు'

సిద్దిపేట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు మిత్రుడనీ, వ్యవసాయ రంగాన్ని పరిపుష్టం చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ సభ్యుడు, తెరాస రాష్ట్ర నేత వెన్నమనేని కిషన్‌రావు అన్నారు. సిద్దిపేటలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కేసీఆర్‌కు అగ్రికల్చర్ లీడర్‌షిప్ అవార్డు ప్రకటించడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. వ్యవసాయ రంగాన్ని బంగారుమయంగా మార్చడానికి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. రూ.వేల కోట్ల రుణ మాఫీ, ప్రాజెక్టుల నిర్మాణంలో వేగం పెంచడం, మిషన్ కాకతీయతో చిన్ననీటి వనరుల అభివృద్ధితో రైతులకు మేలు చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి ప్రతి సీజన్‌కు ఎకరాకు రూ.4 వేల పెట్టుబడి ఇవ్వనుండటం చారిత్రాత్మకం అవుతుందని అన్నారు.



విద్యాధరి అమ్మవారి ఆలయంలో వి.ప్రకాశ్‌రావు కుటుంబం

విద్యాధరి సన్నిధిలో ప్రకాశ్‌రావు

వర్గల్, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం వర్గల్ విద్యాధరి సరస్వతి అమ్మవారి ఆలయాన్ని తెలంగాణ వాటర్‌రిసోర్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ ప్రకాశ్‌రావు బుధవారం కుటుంబసమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన తన మనవరాలితో అక్షరాభ్యాసం చేయించారు. ఆపై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు విశేష అర్చన నిర్వహించి తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. అనంతరం ప్రకాశ్‌రావు మాట్లాడుతూ.. విద్యాధరి అమ్మవారి ఆలయ సందర్శన తనకు ఎంతో ఆధ్యాత్మిక ఆనందాన్నిచ్చిందన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఆయన వర్గల్ గ్రామంలోని పురాతన వేణుగోపాలస్వామి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఆయనవెంట గజ్వేల్ ఏఎంసీ మాజీ ఛైర్మన్ టేకులపల్లి రాంరెడ్డి ఉన్నారు.

ఆలు.. ప్రోత్సాహకానికి నీళ్లు!

న్యూస్‌టుడే, సంగారెడ్డి టౌన్

ఆలు పంటను సాగు చేసే రైతులకు విత్తన ఖర్చులు భరించటం సమస్యగా మారింది. సన్న, చిన్నకారు రైతులు పెట్టుబడి ఖర్చులకి భయపడి సాగుకు దూరంగా ఉంటున్నారు. దీంతో విపణిలో గిరాకీ ఉంటున్నా సాగు విస్తీర్ణం మాత్రం పెరగడంలేదు. సమస్యను పరిష్కరించడానికి ఆలు సాగు చేసేందుకు ముందుకొచ్చే అన్నదాతలను ప్రోత్సహించాలని ఏడాది క్రితం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే ఈ పంట వేస్తున్న రైతులకు తొలిసారిగా విత్తన రాయితీ ఇవ్వాలని ఆదేశించింది. 2016-17 సంవత్సరం ప్రణాళికలోనూ ఈ అంశాన్ని చేర్చారు. రైతులు కూడా రాయితీ అందుతుందన్న ఆనందంలో ఆలు సాగుపై ఆసక్తి పెంచుకున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఏడాది గడుస్తున్నా నిధుల కోసం ఎదురుచూపులు తప్పటంలేదు. ఈ తీరుపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం...

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో ఆలు పంట సాగు-కష్టనష్టాపై 2015 నవంబరులో సదస్సు నిర్వహించారు. దానికి ఉమ్మడి మెదక్ జిల్లా రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతూ... తమకు ఆలు విత్తనాన్ని రాయితీపై ఇవ్వాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి స్పందించారు. ఆయన ఆదేశాలను అనుగుణంగా రాయితీ ఇవ్వడానికి నిధులు ఇవ్వాలంటూ ఉద్యాన శాఖ అధికారులు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వాటికి కేంద్ర ప్రభుత్వం సైతం ఆమోదం తెలపడంతో రైతులు సంబరపడ్డారు. ఆమేరకు జిల్లాలో ఆలు సాగు విస్తీర్ణం సైతం పెరిగింది. సంగారెడ్డి జిల్లాలో ఈ పంటను జహీరాబాద్, కోహీర్, న్యాల్‌కల్ మండలాల్లో అత్యధికంగా ఎక్కువగా సాగు చేస్తున్నారు. విత్తన రాయితీ ప్రకటనతో ఎక్కువ మంది రైతులు ముందుకువచ్చారు. 2015-16లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3,066 హెక్టార్లలో ఆలు సాగవగా 2016-17కు వచ్చే సరికి ఒక్క సంగారెడ్డి జిల్లాలోనే 3,025 హెక్టార్లలో వేయడం గమనార్హం.



సాగవుతున్న ఆలు పంట

జిల్లాలో ఆలు సాగుతీరు

సంవత్సరం	సాగు విస్తీర్ణం
2013-14	2840 హెక్టార్లు(ఉమ్మడి జిల్లా)
2014-15	2915 హెక్టార్లు(ఉమ్మడి జిల్లా)
2015-16	3066 హెక్టార్లు(ఉమ్మడి జిల్లా)
2016-17	3,025హెక్టార్లు(సంగారెడ్డి జిల్లా)

ఎకరాలకు రూ.5 వేల అందజేత

ఒక ఎకరా విస్తీర్ణంలో ఆలును సాగు చేయాలంటూ ఎనిమిది క్వింటాళ్ల వరకు విత్తనం అవసరం అవుతుంది. సాగు విస్తీర్ణం పెంచడానికి విత్తనానికి అయ్యే మొత్తం వ్యయంలో 25 శాతం రాయితీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ లెక్కన ఎకరాకు రూ.5 వేల చొప్పున రాయితీగా ఇవాల్సి ఉంది. జిల్లాలో 2,375 మంది రైతులను రాయితీ పొందేందుకు అర్హులుగా ఇప్పటికే గుర్తించారు. వారు 2,300 ఎకరాల్లో ఆలు సాగు చేయగా వారికి చెల్లించేందుకు రూ.1.15 కోట్లు విడుదల కావాల్సి ఉంది. నిధులు ఎప్పుడు వస్తాయా అంటూ అన్నదాతలు ఎదురుచూస్తూనే ఉన్నారు. ఈ సంవత్సరం ఆ ఊసే లేకపోవడం గమనార్హం.

వరంగల్‌లో సెప్టెంబర్ 10న
రజక వధూవరుల వివాహ పరిచయ వేదిక

రజక కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వరంగల్‌లో సెప్టెంబర్ 10న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : హోటల్ వైష్ణవి గ్రాండ్, ఫాతిమా కాంప్లెక్స్, ఫాతిమానగర్, ఖాజీపేట్, వరంగల్.



ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం. వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును. ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం. ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును. పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.

రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ఐ.డి.ప్రూఫ్ (ఆధార్ కార్డ్/పాస్‌పోర్ట్/డ్రైవింగ్ లైసెన్స్/ఓటర్ కార్డ్) తీసుకురావాలి. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 31-08-2017.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, ఇంటి నెం. 1-8-205, బాలసముద్రం స్విమ్మింగ్ పూల్ దగ్గర, హన్మకొండ, వరంగల్. **ఫోన్స్ :** 8008550132, **కరీంనగర్ :** 8008551132, **నిజామాబాద్ :** 8008551131, **ఖమ్మం :** 8008550131, **మహబూబ్‌నగర్ :** 8008551130, **సూర్యాపేట్ :** 9177147543, **హైదరాబాద్ :** 9100058123..

వరుడు లేదా వధువులకు సంబంధించిన కార్డ్ సైజ్‌ఫోటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరువారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజిలు కూడా లభ్యమవుతాయి. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

దిగుబడిపై దిగాలు!

(మొదటిపేజీ తరువాయి) మొక్కజొన్న పంట ఆశాజనకంగా ఉండగా మిడతలు దాడి చేసి నష్టపరుస్తున్నాయి. ముఖ్యంగా చేగుంట మండలం కర్నాల్‌పల్లి, చిన్నశివనూర్ గ్రామాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. వందల సంఖ్యలో మిడతలు మొక్కజొన్న మొక్కలపై వాలి ఆకులను పూర్తిగా తినేస్తున్నాయి. దీంతో మొక్కలు మోడుగా కనిపిస్తున్నాయి.

కంకి ఎదగలేదు **: యాదిరెడ్డి, కర్నాల్‌పల్లి**



ఏడెకరాల్లో మొక్కజొన్న సాగు చేశా. కంకివేసే దశలో సరిపడా నీరందితేనే బలంగా ఎదిగి మంచి దిగుబడి వస్తుంది. కీలక దశలో నీటి తడులు అందక పంట ఎండిపోయింది. ఇపుడు తాలు కంకులు రావడం వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది.

విమోచన దినోత్సవం
అధికారికంగా నిర్వహించాలంటూ వినతి

మెదక్ కలెక్టరేట్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని భాజపా జిల్లా అధ్యక్షులు చోళరాం చరణ్‌యాదవ్ అన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కలెక్టరేట్‌లో జేసీ సురేశ్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపాలని గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పటి ఆంధ్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారని, అదే నేడు సీఎం హోదాలో ఉండి కూడా నిర్వహించకపోవడం శోచనీయమన్నారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరపకపోతే భాజపా తరపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కటికె శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులు రమేశ్ గౌడ్, సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి బాల్‌రాజు, బీజేవైఎం, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షులు నవీన్‌గౌడ్, శైలజ, బాధ్యులు మల్లేశం, రాజేంద్రప్రసాద్, విజయ్, సాయిగౌడ్, అర్జున్, నాగరాజు, మహేశ్, సునీల్, పూర్ణచందర్, మల్లేశం, జనార్ధన్, శేఖర్ పాల్గొన్నారు.



జేసీకి వినతిపత్రం అందజేస్తున్న భాజపా నాయకులు

మెరుగు పేరిట మోసం
ఐదు తులాల బంగారు ఆభరణాలతో పరారీ

అక్కన్నపేట (హుస్నాబాద్ గ్రామీణం): మెరుగు పెడతామని మాయ మాటలు చెప్పి వృద్ధురాలి నుంచి ఇద్దరు వ్యక్తులు ఐదు తులాల బంగారు ఆభరణాలను అపహరించిన ఘటన అక్కన్నపేట మండలం కుందనవానిపల్లెలో జరిగింది. బుధవారం మధ్యాహ్నం జరిగిన సంఘటన వివరాలు.. కుందనవానిపల్లెలో అన్నాడి మల్లవ్వ అనే వృద్ధురాలు ఇంటివద్ద ఉండగా ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి బంగారు నగలకు మెరుగు పెడతామంటూ అడిగారు. అవసరం లేదని మల్లవ్వ నిరాకరించగా వచ్చిన ఇద్దరు మాయ మాటలు చెప్పి మీ ఎదుటే మెరుగు పెడతామంటూ నమ్మించారు. ఇంట్లో నుంచి గిన్నెలో నీళ్ల తెప్పించి అందులో రెండు రకాల పౌడర్ వేశారు. తర్వాత మల్లవ్వ వద్ద ఉన్న బంగారు గొలుసు, గాజులు మెరుగు పెట్టడానికి తీసుకున్నారు. గిన్నెలో వేస్తున్నట్లు చూపించి తస్కరించారు. కొద్దిసేపటి తర్వాత గిన్నెలోనుంచి మెరుగు పెట్టిన బంగారు అభరణాలు తీసుకోమని చెప్పి వారిద్దరు వాహనంపై నుంచి వెళ్లిపోయారు. వారు వెళ్లిన తర్వాత గిన్నెలో చూస్తే అభరణాలు లేవు. జరిగిన మోసంపై అక్కన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు కుందనవానిపల్లెకు వచ్చి విచారణ జరిపారు. మల్లవ్వకు చెందిన రెండు తులాల గొలుసు, రెండు తులాల రెండు గాజులు, ఒక లాకెట్ ఎత్తుకు పోయారు.

'నయనజ్యోతి'తో దృష్టి లోపాల నివారణ

(మొదటిపేజీ తరువాయి) తోడ్పడుతుందన్నారు. జిల్లాలోని 6వ తరగతి నుంచి 10వ తరగతి చదివే సుమారు 50 వేల మందికి కంటి పరీక్షలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అవసరమైన విద్యార్థులకు శస్త్రచికిత్సలు చేయిస్తామని, ఖమ్మంకు చెందిన అఖిల కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని జిల్లాలో నిర్వహిస్తున్నట్లు వివరించారు. కంటి పరీక్షలతో పాటు రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రతి 200 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడి పర్యవేక్షణ ఉండేలా పరీక్షలు నిర్వహిస్తే కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు, డీపీఎం జగన్నాథరెడ్డి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, ఎంఈవో నీలకంఠం పాల్గొన్నారు.



పాల్గొన్న ఉపాధ్యాయులు

పండగలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

అన్ని శాఖల సమన్వయంతో వినాయక చవితి, బక్రీద్ పండగలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా కృషి చేయాలని పాలనాధికారి భారతిహోళికెరి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పండుగల నిర్వహణకు సంబంధించి అధికారులతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, మండపాల వద్ద షార్ట్‌సర్క్యూట్ జరగకుండా కనెక్షన్లను విద్యుత్ శాఖ సిబ్బంది ఇచ్చేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం కావడంతో అలాంటి ప్రమాదాలు సంభవిస్తే అనేక ఇబ్బందులు ఎదురవుతాయని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా విద్యుత్‌శాఖ నుంచి అనుమతి తీసుకుని వాడుకోవాలన్నారు. నిమజ్జనానికి వెళ్లే సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని, రహదారులపై లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు క్రేన్లు, గజఈతగాళ్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జనం రోజున వచ్చే ప్రజలకనుగుణంగా మంచినీటి వసతిని ఏర్పాటు చేయాలని, రహదారులపై ఉన్న గుంతలను పూడ్చివేయాలని ర.భ. అధికారులను ఆదేశించారు. నిమజ్జనం ప్రారంభమయ్యే 24 గంటల ముందు మద్యం దుకాణాలు మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. బక్రీద్ పండగ నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. సమావేశంలో ఎస్పీ చందనాదీప్తి, అదనపు ఎస్పీ రాంచంద్రారెడ్డి, డీఆర్వో రామానుజచార్యులు, ర.భ.శాఖ ఈఈ ప్రదీప్‌రెడ్డి, నీటి పారుదల శాఖ ఈఈ ఏసయ్య, సీఐలు రామకృష్ణ, భాస్కర్ పాల్గొన్నారు.

లారీ, ద్విచక్ర వాహనం ఢీ, ఒకరు మృతి

గౌరాయిపల్లి (యాదగిరిగుట్ట పట్టణం), న్యూస్‌టుడే: లారీ, ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీ కొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన యాదాద్రి-భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గౌరాయిపల్లి వద్ద బుధవారం రాత్రి చోటు చేసుకుంది. 108 అంబులెన్సు సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. . సిద్దిపేట జిల్లా, చేర్యాల మండలం, నాగపురి గ్రామానికి చెందిన నర్సయ్య(55) యాదగిరిగుట్ట పట్టణం గుండ్లపల్లికి చెందిన బంధువుల సంబంధించిన దశదినకర్మకు హాజరై తిరిగి ద్విచక్రవాహనంపై తిరుగు ప్రయాణం అయ్యాడు. గౌరాయిపల్లి సమీపంలో మూల మలుపు వద్ద ఎదురెదురుగా లారీ, ద్విచక్రవాహనం ఢీ కొనడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని 108లో భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అప్పటికే నర్సయ్య మృతి చెందినట్లుగా వైద్యులు ధ్రువీకరించినట్లుగా తెలిపారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

అక్రమ రవాణా: దూడల పట్టివేత

తూప్రాన్: దూడలను క్రూరంగా వాహనాలలో కుక్కి తరలిస్తుండగా గుర్తించి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు తూప్రాన్ ఎస్సై పరుశురామ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు.. నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి వైపు నుంచి హైదరాబాద్ వైపు ఒక్కో వాహనంలో 16 చొప్పున రెండు వాహనాలలో 32 దూడలను కుక్కి తరలిస్తున్నారు. తూప్రాన్ మండలం అల్లాపూర్ శివారులో పోలీసులు ఈ వాహనాలను పట్టుకున్నారు. దూడలను గోశాలకు తరలించి.. నిందితులు అంజద్, హమీద్‌పై కేసు నమోదు చేశారు.

బిందు సేద్యంతో బంగారు పంట

- తక్కువ నీటితో చెరకు, వరి సాగు
- మొరం భూమిలోనూ సాధ్యమైన తీరు


చెరకు పంట

వ్యవసాయంలో తక్కువ నీటితో ఎక్కువ దిగుబడులు పొందితే రైతులకు ఎంతో లాభం ఉంటుంది. సహజంగా నీరు ఎక్కువగా ఉన్నప్పుడు ఎక్కువ విస్తీర్ణంలో పంటలు వేసుకునే రైతులు తక్కువ నీరు ఉన్నప్పుడు బాధపడుతుంటారు. అలాకాకుండా ఉన్న నీటినే జాగ్రత్తగా పంటలకు పారిస్తుంటే దిగుబడులు కూడా ఎక్కువగానే వస్తుంటాయి. ఇలా బిందుసేద్యం రైతులకు వరంలా ఉంది. చాలామంది రైతులు బిందుసేద్యంతో కూరగాయలు, మొక్కజొన్న సాగు చేస్తుంటారు. కానీ ఓ రైతు మాత్రం చెరకు పండిస్తున్నాడు. తక్కువ నీరు, పెట్టుబడులతో మంచి దిగుబడులు పొందుతున్న వైనంపై కథనం..


ఒక్క కుదురుకు 21 గడలు ఉన్న చెరకు

న్యూస్‌టుడే, చేగుంట

నీరు లేక వరి, చెరకు సాగు చేస్తున్న రైతులకు నష్టాలే ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చెరకు పంటను ఏడాది పాటు ఎన్నో కష్టనష్టాలు అధిగమించి పండిస్తున్నా రైతులకు ఏమీ మిగలని పరిస్థితి నెలకొంది. ఎకరా విస్తీర్ణంలో చెరకు సాగుకు దాదాపు రూ.లక్ష పెట్టుబడి అవుతుండగా ఆశించిన దిగుబడి రాక నష్టాలే మిగులుతున్నాయి. కానీ కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం తిప్పాపూర్‌కు చెందిన వంగేటి సాయిరెడ్డి అనే రైతు నార్సింగి మండలం వల్లభాపూర్‌లో 35 ఎకరాలలో ఆధునిక పద్ధతుల్లో పండించి మార్పు చూపుతున్నాడు. మూడేళ్లుగా పూర్తిగా బిందుసేద్యంతోనే చెరకు సాగు చేస్తున్నాడు. ఈ అనుభవంతో ప్రస్తుత ఖరీఫ్‌లో బిందుసేద్యంతోనే వరి సాగుకు శ్రీకారం చుట్టాడు.

ఇదిగో ఇలా..

సాయిరెడ్డి.. వరి, చెరకును పూర్తిగా బిందుసేద్యంతో పండిస్తున్నాడు. 35 ఎకరాలలో చెరకు, ఒక ఎకరంలో వరి వేశాడు. తన భూమిలో 8 బోర్లు వేయగా అందులో ఆరింట పుష్కలంగా నీరు వచ్చింది. రెండు బోర్లలో కొద్దిగా నీరు వచ్చింది. ఈ ఆరు బోర్ల నుంచి బిందుసేద్యం పరికరాలు బిగించాడు. చెరకు తోటకు మొత్తం పైపులు అమర్చి తడులు అందిస్తున్నాడు.

పుష్కలంగా నీరున్నా..

చాలామంది బోర్లలో పుష్కలంగా నీరు ఉంటే చాలు.. వరి తదితర పంటలు వేస్తుంటారు. ఈ పంటలకు కాలువలు, పైపు లైన్ల ద్వారా నీరు పారిస్తుంటారు. దీంతో ఎంతో విలువైన నీరు వృథా అవుతుంటుంది. రైతులు బోర్లలో నీరు కనిపిస్తే చాలు పంటల సాగుకు సమాయత్తం అవుతుంటారు. కానీ సాయిరెడ్డి మాత్రం ఆరు బోర్లలో పుష్కలంగా నీరున్నా పొదుపుగా వాడుతున్నాడు.

వరికి సైతం..

పొలంలో నిండుగా నీరు ఉంటేనే వరి పంట పండుతుందని ఎక్కువమంది భావిస్తుంటారు. కానీ ఇతను మాత్రం వరి పొలంలో బిందుసేద్యం పైపులు అమర్చి సాగు చేస్తున్నాడు. ప్రస్తుతం పంట పచ్చగా పెరుగుతోంది. ప్రతి సాలుకు పైపులు అమర్చి నీటిచుక్కలు కుదురు వద్ద పడేలా ఏర్పాటు చేశాడు. రెండు రోజులకు ఒకసారి ఇలా నీటితడులు పెడుతున్నారు. ఈ విధానంలో పెట్టుబడులు కూడా తక్కువ అవుతాయని రైతు తెలిపాడు. రసాయనిక ఎరువుల వాడకం తగ్గుతుందని, పొలంలో కలుపు మొక్కలు కూడా తక్కువగా ఉంటాయన్నాడు. మొదటిసారి కావడంతో 35 క్వింటాళ్ల వరకు ధాన్యం దిగుబడులు వచ్చే అవకాశం ఉందని సాయిరెడ్డి అంచనా వేస్తున్నాడు.

నీటిని చుక్కలు చుక్కలుగా పంటకు అందించే ఏర్పాట్లు చేశాడు. దీంతో ప్రతి నీటి బిందువు వృథా కాకుండా పంటకే అందుతోంది.

పైపుల ద్వారానే ఎరువులు



వరి, చెరకు పంటకు ప్రస్తుతం రసాయనిక ఎరువులనే వాడుతున్నారు. ఎరువులను బిందుసేద్యం పరికరాల్లో వేసి ముందుగా కరిగించి తర్వాత పైపుల ద్వారా పంపిస్తున్నాడు. దీంతో ప్రతి నీటి బొట్టు చెరకు మొదట్లో పడుతుంది. పంట అంతా ఒకేలా ఉంటుంది. బోర్ల నుంచి వచ్చే ఇసుక సన్నటి పైపుల్లోకి వెళ్లకుండా ప్రత్యేక ఫిల్టర్‌ను కూడా అమర్చారు. సాధారణంగా ఒక్కో చెరకు కుదురుకు 5 వరకు గడలు ఉంటాయి. కానీ ఇతని పొలంలోని చెరకు ఒక్కో కుదురుకు 10 నుంచి 21 వరకు గడలు ఉన్నాయి.

మొరం ఉన్న భూమిలో..

చెరకు సాగుకు సహజంగా మంచి నేలలు అవసరం. అప్పుడే పంట దిగుబడి ఆశాజనకంగా ఉంటుంది. కానీ సాయిరెడ్డి మాత్రం మొరంతో ఉన్న భూమినే చదును చేసి ఈ పంట వేశాడు. అందులోనే బంగారం పండిస్తున్నాడు. సాధారణ పద్ధతుల్లో అయితే ఇలాంటి భూమిలో ఎలాంటి పంటలు పండవు. అలాంటి నేలలో చెరకు, వరి సాగు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. కొన్ని ఎకరాలలో విత్తనపు చెరకు కూడా పండించి కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో విక్రయించాడు. పంట చుట్టూ చుక్కల పైపుల ఆధారంగానే సుమారు 300 కొబ్బరి మొక్కలు నాటాడు.


వరి పంటలో బిందుసేద్యం పైపులు

చొరవ చూపితే సాధ్యమే..

– సాయిరెడ్డి, రైతు, వల్లభాపూర్



బిందుసేద్యంతో సాగు చేయటం వల్లనే ప్రస్తుతం వరి, చెరకు పంటలు ఆశాజనకంగా ఉన్నాయి. తొమ్మిది సంవత్సరాలుగా స్వగ్రామంలో చెరకు సాగు చేస్తున్నాను. అక్కడ అధిక దిగుబడులు వస్తున్నాయి. ఇక్కడ కూడా అంతకంటే ఎక్కువగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రైతులు బిందుసేద్యాన్ని పాటిస్తే అధిక విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు సాగు చేయవచ్చు. ఈసారి మొదటిసారిగా వరి పంట వేశాను.



ఎండిన చోటే నాటారు హరిత స్ఫూర్తి చాటారు

ఒక పెద్ద చెట్టు స్థానాన్ని భర్తీ చేయాలంటే అక్కడే మరో మొక్క నాటాలన్నది నేటి మాట. పూర్తిగా ఎండిపోయి పడిపోయే స్థితిలో ఉన్న రెండు చెట్ల పక్కనే ఇటీవల హరితహారంలో భాగంగా మొక్కలు నాటి ట్రీగార్డులు ఏర్పాటుచేయడం ముచ్చటగా ఉంది చూడండి. గజ్వేల్-తొగుట మార్గంలో చందాపూర్ చౌరస్తా వద్ద ఈ దృశ్యం కనిపించింది.



కత్తిరించారు.. కంచెగా చుట్టేశారు!

రాయపోలు మండలం గొల్లపల్లిలో ప్రహరీలా కట్టిన హరితహారం ట్రీగార్డులు ఇవి. నాటిన మొక్కలకు రక్షణగా ఉంచాల్సిన వీటిని అక్కడి దేవాలయం, పంచాయతీ భవనం ఉన్న ప్రాంగణానికి కంచెలాగా కట్టేశారు. ఉపాధిహామీ అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపాలకు ఇదే నిదర్శనం.

– న్యూస్‌టుడే. రాయపోలు

మట్టి గణపతికే మొక్కుదాం

ప్రగతి ఫౌండేషన్ ప్రచారం ■ ఏడేళ్లుగా ప్రతిమల పంపిణీ



బంక మట్టితో గణపతులు తయారుచేస్తున్న విద్యార్థులు



మట్టి విగ్రహాల ఆవశ్యకత గురించి వివరిస్తున్న అంబదాస్



గత ఏడాది ప్రజలకు విగ్రహంతో పాటు మొక్క అందజేస్తూ..

న్యూస్‌టుడే, గజ్వేల్ అర్బన్

ఉదయం నిద్ర లేచిన క్షణం నుంచి రాత్రి నిద్రపోయే నిమిషం వరకు కలుషితంతో సహజీవనం చేస్తున్నాం. కష్టాల నుంచి గట్టెక్కించమని వేడుకునే దేవుడి విగ్రహాల ఏర్పాటులో సైతం ప్రమాదాన్ని 'కోరి' తెచ్చుకుంటున్నాం. ప్రస్తుతం వినాయక చవితి సందడి మొదలైంది. ఎటుచూసినా.. విగ్రహాల వ్యాపారం జోరుగా సాగుతోంది. పర్యావరణానికి హాని చేకూర్చే ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పదార్థంతో తయారుచేసినవే ఎక్కువగా అందుబాటులో ఉన్నాయి. అసలు ఇలాంటివి ఏర్పాటుచేయడం సంప్రదాయమే కాదు. పీవోపీ విగ్రహాలతో ప్రకృతి ప్రమాదంలో చిక్కుకుంటుందనే విషయాన్ని గుర్తించాడు గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రగతి ఫౌండేషన్ ఛైర్మన్ అంబదాస్. తన విద్యాసంస్థలో చదువుకునే విద్యార్థుల సహాయంతో గత ఏడేళ్లుగా మట్టి విగ్రహాలను తయారుచేయించి ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నాడు.

వినాయక చవితి పర్వదినం రోజున ప్రతి ఇంటా మట్టి గణపతినే ప్రతిష్ఠించాలని ప్రగతి ఫౌండేషన్ ప్రచారం చేస్తోంది. ఈ సంస్థ ఛైర్మన్ అంబదాస్ తన పాఠశాలలోనే విద్యార్థులతో ప్రత్యేకంగా ప్రతిమలు తయారు చేయిస్తున్నారు. 2010లో 2000 మట్టి విగ్రహాలు చేయించి ఉచితంగా అందజేశారు. 2011లో 2500, 2012లో 3 వేలు, 2013లో 3250, 2014లో 3500, 2015లో 4000, 2016లో 4500 ప్రతిమలు ఇలా పంచారు. ఈ ఏడాది 5 వేల విగ్రహాలను పంపిణీ చేయాలని లక్ష్యాన్ని పెట్టుకున్నారు. అలాగే మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించడం వల్ల కలిగే ఉపయోగాలను విద్యార్థులకు వివరిస్తూ మట్టితో ఎలా తయారుచేయాలో నేర్పుతున్నారు. రెండేళ్ల క్రితం వినాయక చవితి సందర్భంగా 108 మంది విద్యార్థులు గణపతి వేషధారణలో పట్టణంలో నిర్వహించిన ర్యాలీ స్థానికులను ఆకట్టుకుంది.



పంపిణీకి సిద్ధంగా మట్టి బొమ్మలు

నష్టాలను వివరిస్తూ...

పీవోపీ విగ్రహాలతో కలిగే హానిని వివరిస్తూ. . మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించడం వల్ల కలిగే ప్రయోజనాలు తెలియజేస్తూ ప్రత్యేకంగా కరపత్రాలు ముద్రించారు. వాటిని తమ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు ఇవ్వడంతో పాటు ప్రజలకు వివరిస్తున్నారు. ఏటా విద్యార్థులచే పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. గత రెండేళ్లుగా ప్రజలకు మట్టి విగ్రహం అందజేయడంతో పాటు ఒక మొక్కను ఇస్తున్నారు.

ఇది యువత బాధ్యత

– అంబదాస్, ప్రగతి ఫౌండేషన్ అధ్యక్షుడు

గ్రామాల్లో చాలామంది ప్రజలకు పీవోపీ వినాయకుడి ప్రతిమలతో తలెత్తే అనర్థాలపై అవగాహన లేదు. వాటితో పర్యావరణానికి జరిగే నష్టం గురించి ఏ మాత్రం తెలియదు. ఈ విషయంలో అధికార యంత్రాంగం, విద్యార్థులు, యువత ప్రత్యేక చొరవ చూపి ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలి. అవగాహన సదస్సులు, మట్టి విగ్రహాలతో ర్యాలీలు నిర్వహిస్తే కొంతవరకైనా ఫలితం ఉంటుంది.

చిట్టి చేతులు.. చక్కని వినాయకులు




వడియారం జడ్పీ పాఠశాలలో మట్టి వినాయకులను తయారుచేస్తున్న విద్యార్థులు


చేగుంట, న్యూస్‌టుడే: చిట్టి చేతులతో మట్టి గణపతులను చూడచక్కగా తయారు చేశారు. పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో చేగుంట మండలం వడియారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టి విఘేశ్వరులను తయారుచేశారు. బుధవారం పాఠశాలలో పలువురు విద్యార్థులు చెరువు నుంచి మట్టిని తెచ్చి బొమ్మలు చేశారు. ప్రధానోపాధ్యాయురాలు నీరజ, ఉపాధ్యాయులు, పీఈటీ అల్లి నరేష్ వారిని ప్రోత్సహించారు. పీవోపీ విగ్రహాల వల్ల చెరువులు, కుంటలు కలుషితం అవుతాయని, అలాకాకుండా ఉండాలంటే ఇలాంటి మట్టి వినాయకులను పూజించుకోవాలని పిల్లలు చాటారు. తమ ఇళ్లలోనూ మట్టితో చేసిన దేవుడినే ఉంచి పూజిస్తామని చెప్పారు. పాఠశాలలో తయారుచేసిన 50కి పైగా ప్రతిమలను విద్యార్థులకే పంపిణీ చేశారు.



తయారుచేసిన ప్రతిమలు

బొమ్మల ఇళ్లు.. భలే








రకాల్లో ఉన్న బొమ్మలను తమ ఇంటికి ప్రత్యేకతను అందించేలా నిర్మిస్తున్నారు. ఇలా ఏళ్ల తరబడి నిర్మించుకున్న వాటి ఆధారంగానే ఇంటి చిరునామా ఇట్టే తెలిసిపోతోంది.

– (సిద్దిపేట)



'గృహమే కదా.. స్వర్గసీమ' అని భావిస్తున్న పలువురు ఇంటి నిర్మాణాలలో అన్నింటికీ ప్రాధాన్యమిస్తున్నారు. ఆకర్షణీయంగా ఉండేందుకు ఒక్కొక్కరు ఒక్కో ఎత్తుగడను అవలంబిస్తున్నారు. ఇంటి లోపల అలంకరణతో పాటు ఇంటిబయట కూడా కొత్త హంగుల్ని సమకూర్చుకుంటున్నారు. ఇలా సిద్దిపేట పట్టణంలో పలువురు తమ బహుళ అంతస్థులపైన విభిన్నతను చాటుకునేలా పలురకాల ఆకృతిలో ఉన్న బొమ్మలను తీర్చిదిద్దుకుంటున్నారు. నెమలి, హెలిక్యాప్టర్, విమానం సహా భిన్నమైన





ప్రగతి భవన్... సుజల గర్భ!

- 10 లక్షల లీటర్ల వర్షపు నీటి ఆదా యత్నం
- చుట్టూ 20 ఇంకుడు గుంతల నిర్మాణం
- నెల రోజుల్లో పనులు పూర్తి: జలమండలి

ఈనాడు, హైదరాబాద్

వాన నీటి సంరక్షణలో బేగంపేటలోని సీఎం క్యాంపు కార్యాలయం ప్రగతి భవన్ ఆదర్శంగా నిలవనుంది. భవనం చుట్టూ దాదాపు 20 వరకు ఇంకుడు గుంతలు నిర్మించడానికి జలమండలి ప్రణాళిక సిద్ధం చేసింది. దాదాపు రూ.5.6 లక్షల నిధులతో వీటినీ ఏర్పాటు చేస్తున్నారు. నెల రోజుల్లో ఈ గుంతల పనులు పూర్తి కానున్నాయి. వీటిలో 6 ఇంజక్షన్ బావులు నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రగతి భవన్ ఆవరణ దాదాపు 8 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. మొత్తం భవనం పైకప్పు విస్తీర్ణం 4,500 చదపు మీటర్లు. ప్రస్తుతం ఈ భవనానికి కావాల్సిన నీటిని బోర్లతోపాటు జలమండలి ద్వారా సరఫరా చేస్తున్నారు. ఫలితంగా భూగర్భ జలాలపై ఒత్తిడి పడనుంది. ఇక్కడ పడే ప్రతి వర్షపు చుక్కనూ ఆదా చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు ఇంకుడు గుంతలు, జంక్షన్ బావులు ఏర్పాటు చేయనున్నారు. గతేడాదే ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేసినప్పటికీ ఆచరణలో కొంత జాప్యం చోటుచేసుకుంది. ఎట్టకేలకు జలమండలి స్పందించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపడుతోంది.

భారీ స్థాయిలోనే...

ఈ ఇంకుడు గుంతల ద్వారా భారీ ఎత్తున ఈ ప్రాంతంలో భూగర్భ జలాలను సంరక్షించే వీలు ఏర్పడుతుంది. నగరంలో సరాసరి వర్షపాతం 830 ఎంఎం. ఉదాహరణకు భవనం పైకప్పు 50 చదరపు మీటర్ల పరిమాణంలో ఉంటే కురిసే వర్షపు నీరు 25 వేల లీటర్లు. ప్రస్తుతం సీఎం క్యాంపు కార్యాలయం భవనాల పైకప్పు విస్తీర్ణం 4,500 చదరపు మీటర్లు. సరాసరి 500 మిల్లీమీటర్ల వర్షపాతం లెక్కన తీసుకున్నా... దాదాపు 10 లక్షల లీటర్ల నీళ్లు భూమిలోకి ఇంకించవచ్చు. అదే వేయి మిల్లీమీటర్ల వర్షం కురిస్తే 20 లక్షల లీటర్లు భూమిలోకి పంపే వీలుంది. ఇతర వనరులపై ఆధారపడకుండానే ఈ నీటిని భవన అవసరాలకు వాడుకునే వీలుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఏర్పాటు చేయనున్న 20 ఇంకుడు గుంతల్లో 14 సాధారణ పద్ధతిలోనే నిర్మించనున్నారు. మిగతా 6 గుంతలకు ఇంజక్షన్ బోర్లు వేయనున్నారు. తొలుత 50-60 అడుగుల మేర బోరు వేసి దానిలో గొట్టం చుట్టూ 40, 20 మి.మీ. మేర గులకరాళ్లు, ఇసుక వేసి మూసి వేస్తారు. అనంతరం ఈ గుంతకు భవనం పైకప్పు నుంచి గొట్టంతో అనుసంధానం చేస్తారు. భవనంపై పడిన ప్రతి నీటి చుక్కా ఇలా గొట్టం ద్వారా ఈ గుంతలోకి చేరి ఫిల్టర్ అయి భూమిలోకి ఇంకుతుంది.



ఇదే స్ఫూర్తి కొనసాగిస్తే

గ్రేటర్ వ్యాప్తంగా వేల సంఖ్యలోనే భారీ భవంతులు, గేటెడ్ కమ్యూనిటీలు ఉన్నాయి. చాలా వాటికి అసలు ఇంకుడు గుంతలే లేవు. భూగర్భ జలాలను తోడివేయటం తప్ప తిరిగి లోనికి పంపించడంలో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోంది. దీంతో ప్రతి వేసవిలో నగర వ్యాప్తంగా లక్షలాది బోర్లు ఎండిపోతున్నాయి. రూ.కోట్ల ఖర్చుపెట్టి నీటిని కొనుగోలు చేసుకునే పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో వర్షపు నీటి ఆదాతో ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. సుపరిపాలన వేదిక అంచనా ప్రకారం హైదరాబాద్ మహా నగరాభివృద్ధి సంస్థ(హెచ్ఎండీఏ) ప్రాంతంలో ఏటా కురిసే వర్షం నీటిని లెక్క కడితే 15 టీఎంసీలుగా చెప్పుకోవచ్చు. ఇందులో సగమైనా ప్రస్తుతం ఆదా కావడం లేదు. ఏటా తాగునీటి కోసం వందల కిలోమీటర్ల దూరం వెళ్లి రూ.వందల కోట్లు వెచ్చించి తీసుకొస్తున్నారు. మరోవైపు నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారడంతో భూమిలోకి అసలు నీళ్లు ఇంకడం లేదు. ఎవరికి వారు చొరవతో ముందుకొచ్చి ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం వల్ల భారీ ఎత్తున వర్షపు నీటిని ఆదా చేసుకోవచ్చునని నిపుణులు చెబుతున్నారు.

- నిర్వహణకు నగర ట్రాఫిక్ పోలీసుల వెనుకడుగు
- వచ్చే నెల 15న టెండర్ల ఖరారు
- కాచిగూడ రైల్వే స్టేషన్‌లో తీరనున్న ప్రయాణికుల వెతలు

కాచిగూడ రైల్వే స్టేషన్



ప్రీపెయిడ్ ఆటో.. విజయవంతమయ్యేనా?

కూకట్‌పల్లికి చెందిన శ్రీనివాస్‌రావు బెంగళూర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. వివాహ వేడుకల్లో పాల్గొనడానికి కుటుంబ సభ్యులతో కలిసి బెంగళూర్ నుంచి రైలులో కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. కూకట్‌పల్లి వెళ్లడానికి రావాలని ఆటోవాలాలను కోరగా మీటర్ ఛార్జీపై రావడానికి వారు నిరాకరించారు. దీంతో అతను వారు డిమాండ్ చేసినంత డబ్బు చెల్లించి ఆటోలో వెళ్లాడు.

పాతబస్తీ బార్కాస్‌కు చెందిన పండ్ల వ్యాపారి మహమ్మద్ మునావర్ చెన్నైలోని తన చెల్లెలును తీసుకుని రైలులో కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వచ్చాడు. బార్కాస్‌కు రావాలని ఆటో డ్రైవర్లను కోరితే వారు అందుకు నిరాకరించారు. కోరినంత డబ్బు ఇస్తామన్నా కూడా వారు ససేమిరా అనడంతో లగేజీతో ఆర్టీసీ బస్సులో వెళ్లాల్సి వచ్చింది.

న్యూస్‌టుడే, కాచిగూడ

కాచిగూడ రైల్వే స్టేషన్ ఆవరణలో నగరవాసులతో పాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల వారికి ఆటో డ్రైవర్లతో ఇలాంటి సమస్యలు నిత్యం తలెత్తుతున్నాయి. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేయడానికి కాచిగూడ రైల్వే స్టేషన్‌లో ప్రీపెయిడ్ ఆటోను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండేళ్ల క్రితం నగర ట్రాఫిక్ డీసీపీ రంగనాథ్, రైల్వే అధికారులతో కలిసి కాచిగూడ రైల్వే స్టేషన్ ఆవరణను పరిశీలించారు. ప్రీపెయిడ్ ఆటో పార్కింగ్ ఏర్పాటుకు రిజర్వేషన్ కాంప్లెక్స్ పక్కనున్న ప్రాంతంలోని స్థలాన్ని ఎంపిక చేశారు. రైల్వే అధికారులు టెండర్ ద్వారా ప్రీపెయిడ్ ఆటో పార్కింగ్ నిర్మించి నాలుగు నెలలు కావస్తోంది. కాచిగూడ రైల్వే స్టేషన్ ఆవరణలో 500 వరకు ఆటోలు ఉంటేనే నిర్వహణ సాధ్యమని ట్రాఫిక్ పోలీసులు వెనుకడుగు వేశారు. దీంతో ప్రీపెయిడ్ ఆటో పార్కింగ్ ప్రారంభం వాయిదా పడింది. ఎట్టకేలకు దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ వాణిజ్య విభాగం అధికారులు గత వారం ప్రీపెయిడ్ ఆటో నిర్వహణ కోసం బహిరంగ టెండర్లను ఆహ్వానించారు.

40 వేల మంది ప్రయాణికులు

నగరంలోని ముఖ్యమైన రైల్వే స్టేషన్లలో కాచిగూడ ఒకటి. కాచిగూడ రైల్వే స్టేషన్ నుంచి ఇంటర్‌సిటీ అకోలా, చెన్నై ఎగ్మోర్, బెంగళూర్, వెంకటాద్రి, యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లు, మంగళూర్, మధురై, నాగర్‌కోయిల్ వారాంతపు, టాటానగర్, కాకినాడ ప్రత్యేక రైళ్లు, కొంగు, వైనగంగ, ఏపీ, కర్ణాటక సంపర్క్ క్రాంతి, ఇండోర్, లక్నో, నాగర్‌సోల్, మైసూర్-జైపూర్, ఓఖా-రామేశ్వరం తదితర వాటితోపాటు ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ఎక్స్‌ప్రెస్‌లు, మహబూబ్‌నగర్, కర్నూలు, గుంటూరు, గుంతకల్లు, రాయచూర్, నాందేడ్, గుల్బర్గా, నిజామాబాద్, మిర్యాలగూడ తదితర ప్యాసింజర్, ఎంఎంటీఎస్ రైళ్ల రాకపోకలు సాగిస్తాయి. వీటి ద్వారా ప్రతి రోజు 40 వేల మందికిపైగా ప్రయాణికులు తమ తమ గమ్యస్థానాలకు చేరుకుంటారు. వారాంతాలు, సెలవు రోజులు, పండుగ దినాల్లో ప్రయాణికుల సంఖ్య 50 వేలు దాటుతుంది. కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులతో పాటు వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, సన్నిహితుల సంఖ్య కూడా వేలల్లో ఉంటుంది. కొందరు ప్రయాణికులు సొంత వాహనాల్లో, మరికొందరు ఆర్టీసీ బస్సుల్లో, ఇంకొందరు ఆటోలలో కాచిగూడ స్టేషన్‌కు, ఇక్కడి నుంచి నగరంలోని తమ తమ ఇళ్లకు వెళుతుంటారు.

అధికంగా డబ్బు డిమాండ్

ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి నగరానికి కొత్త వచ్చే ప్రయాణికుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఆటోవాలాలు వారి నుంచి అధికంగా డబ్బు డిమాండ్ చేస్తున్నారు. మీటర్ రీడింగ్‌పై రావడానికి వారు నిరాకరిస్తున్నారు. ప్రయాణికులు కోరిన కొన్ని ప్రాంతాలకు రావడానికి ఆటో డ్రైవర్లు ససేమిరా అంటున్నారు. తమకు అనువైన ప్రాంతాలు, డిమాండ్ చేసిన డబ్బు ఇవ్వడానికి ప్రయాణికులు ముందుకొస్తేనే వారిని ఆటోలో తీసుకెళుతున్నారు. లగేజీ, వృద్ధులు, పిల్లలు, మహిళల కారణంగా చాలా మంది ప్రయాణికులు ఆటో డ్రైవర్లు అడిగినంత డబ్బు ఇచ్చి నగరంలోని తమ తమ ఇళ్లకు చేరుకుంటున్నారు. దీనిపై కాచిగూడ ట్రాఫిక్ పోలీసులకు గతంలో ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు రావడంతో ఆటోవాలాల అక్రమాలకు అరికట్టడానికి ప్రీపెయిడ్ ఆటో స్టాండు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా రెండేళ్ల క్రితం ట్రాఫిక్ డీసీపీ రంగనాథ్‌తోపాటు దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ అధికారుల బృందం కాచిగూడ రైల్వే స్టేషన్‌ను సందర్శించి ప్రీపెయిడ్ ఆటో నిర్మాణానికి స్థలాన్ని ఎంపిక చేశారు.



రైల్వే స్టేషన్ ఆవరణలో నిర్మించిన ప్రీపెయిడ్ ఆటో పార్కింగ్

రూ. 5 అదనంగా వసూలు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆవరణలో ప్రీపెయిడ్ ఆటో ఏర్పాటు చేసి నిర్వహణను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించారు. వారు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 2 నిర్వహణ ఖర్చుల కోసం అదనంగా వసూలు చేసేవారు. ప్రీపెయిడ్ ఆటో నిర్వహణ సిబ్బంది జీతాలు, కంప్యూటర్లు తదితర వాటికి ఈ డబ్బు సరిపోవడం లేదని చెప్పడంతో దీన్ని రూ. 3లకు పెంచారు. అయినా తమకు గిట్టుబాటు కావడంలేదని ప్రైవేట్ వారు చేతులెత్తేయడంతో సికింద్రాబాద్ స్టేషన్‌లో ప్రీపెయిడ్ ఆటో నిర్వహణకు రైల్వే సికింద్రాబాద్ డివిజన్ వారు టెండర్లను పిలిచినట్లు సమాచారం. కాచిగూడ రైల్వే స్టేషన్‌కు నిత్యం 350-400 వరకు మాత్రమే ఆటోలు వస్తున్నాయని తమ సర్వేలో తేలిందని, 500 లకుపైగా ఆటోలు ఉంటేనే ప్రీపెయిడ్ ఆటో నిర్వహణ సాధ్యమని ట్రాఫిక్ పోలీస్ విభాగం అధికారులు చేతులెత్తేశారు. దీంతో రైల్వే హైదరాబాద్ డివిజన్ అధికారులు గత వారం కాచిగూడ రైల్వే స్టేషన్ ప్రీపెయిడ్ ఆటో నిర్వహణకు టెండర్లను పిలిచారు. వచ్చే నెల 15న టెండర్లు ఖరారు కానున్నాయి. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ప్రీపెయిడ్ ఆటో నిర్వహణ అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ డివిజన్ వాణిజ్య విభాగం అధికారులు ఆటో ఛార్జీలకుతోటు అదనంగా రూ. 5 నిర్వహణ ఖర్చు కింద కాచిగూడ స్టేషన్‌లో ప్రయాణికులు చెల్లించాలని నిర్ణయించారు.



కారులోనే ఖానా పీనా..!

- నగరంలో విస్తరించిన నయా పోకడ
- వాహనంలో పడిపోయిన ఆహారంతో బ్యాక్టీరియా ముప్పు
- ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటేనే మేలు

ఈనాడు, హైదరాబాద్

నగరంలో కారు వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. కొన్ని రహదారుల్లో ద్విచక్ర వాహనాల కంటే నాలుగు చక్రాలవే ఎక్కువగా కన్పిస్తున్నాయి. కారులో ప్రయాణం విలాస స్థాయి నుంచి ఇప్పుడు అవసరంగా మారింది. బైకులపై ప్రయాణం ప్రమాదకరమని.. సౌకర్యంగా ఉంటుందని కార్లలో ప్రయాణానికి క్రమంగా మొగ్గు చూపుతున్నారు. కారు అద్దాలు మూసేసి కాలుష్యం బారి నుంచి తప్పించుకుంటున్నామని సంబరపడుతున్నా. . కార్ల లోపల పడిపోయిన ఆహార పదార్థాలతో ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోకపోవడంతో అనారోగ్య ముప్పు పొంచి ఉందంటున్నారు వైద్యులు.

గ్రేటర్‌లో వాహనాలు అర కోటికి చేరాయి. ఇది వరకు కార్ల సంఖ్య 10 శాతం వరకు ఉండేది. ఇప్పుడు ఇది ఏటేటా పెరుగుతోంది. సొంత ఇల్లు ఉన్న వారిలో ఎక్కువ మంది కార్లు కలిగి ఉన్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ లాంటి ప్రాంతాల్లో ఇంట్లో ఒక్కొక్కరికి ఒక్కో కారు ఉంటుంది. వీరే కాదు వృత్తి, ఉద్యోగరీత్యా కార్లు వినియోగించేవారు పెరుగుతున్నారు. నగరంలో ప్రజారవాణా వ్యవస్థ అందరికీ సౌకర్యంగా లేకపోవడంతో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతంలో ఉద్యోగం చేసేవారు బైకులు వదిలి కార్లకు మారిపోతున్నారు. బాహ్య వలయ రహదారి అందుబాటులోకి రావడంతో నగరం నుంచి 80 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాల్లో కొలువు చేసేవారు సైతం కారులోనే వెళుతున్నారు. ఒకే కాలనీ, ఒకే సంస్థలో, ఒకే ప్రాంతంలో పనిచేసే ఉద్యోగులైతే కార్ పూలింగ్ వైపు మొగ్గు చూపుతున్నారు. శుభకార్యాలు, సెలవురోజుల్లో కార్లను బయటికి తీసేవారు పెరుగుతున్నారు.

వెనువెంటనే..

- ఆహార పదార్థాలు పడగానే ఎప్పటికప్పుడు మ్యాట్లు తొలగించి శుభ్రం చేసుకోవడం ముఖ్యం. వారానికి ఒకసారి కారు తీసేవారు వెంటనే శుభ్రం చేసుకోవడం చాలా ముఖ్యం. లేదంటే వారం తిరిగేసరికి బ్యాక్టీరియా చేరి దుర్వాసన వెదజల్లే ప్రమాదం ఉంది.
- సులువుగా శుభ్రం చేసుకునేలా, దులిపితే వదిలిపోయేలా ఉండే మ్యాట్లను ఉపయోగించడం ద్వారా కొంత శ్రమను తగ్గించుకోవచ్చు. మార్కెట్లో త్రీడీ మ్యాట్లు దొరుకుతున్నాయి. వీటిని సులువుగా శుభ్రం చేసుకోవచ్చు.
- తక్కువ ఖర్చులో కావాలంటే సీట్లకు తువ్వాలు చుట్టడం వల్ల ఉతకడానికి అనువుగా ఉంటుంది. శుభ్రంగా ఉంటుంది.
- శుభ్రంగా ఉతికిన వస్త్రాన్ని ఉపయోగించి వ్యర్థాలను బయటికి పంపించవచ్చు. మైక్రో ఫైబర్ వస్త్రాలు మార్కెట్లో దొరుకుతున్నాయి. వీటిని చేతికి తొడుక్కుని శుభ్రం చేసుకోవచ్చు.



- ఇంట్లో ఉండే వ్యాక్యుమ్ క్లీనర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. లేదంటే మార్కెట్లో కారు శుభ్రం చేసే వ్యాక్యూమ్ క్లీనర్లు పొడవాటి హ్యాండిల్‌తో దొరుకుతున్నాయి.



ఆహారశాలగా కూడా..

కారు షికారుకే కాకుండా 70 శాతం మందికి ఆహారశాల కూడా. తినడం, పానీయాలు తాగడం అంతా ఇందులోనే. పిల్లలే కాదు.. పెద్దలది సైతం ఇదే ధోరణి. తీరిక లేని నగర జీవితంలో కారులోనే అల్పాహారం కానిచ్చేస్తున్నారు. ప్రధాన మార్గంలో పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో హోటల్ నుంచి అల్పాహార పొట్లం తీసుకుని కార్లో వెళుతూ ఆరగించడం.. కారు నిలిపి ఉంచి వెళితే రాంగ్ పార్కింగని పోలీసులు ఎక్కడ తమ వాహనాన్ని తీసుకెళతారో అని కార్లోనే కూచుని ఆరగిస్తున్నారు. ఇటీవల డ్రైవ్ ఇన్ పోకడతో ఇది మరింత పెరిగింది. ఈ క్రమంలో తినుబండరాల అవశేషాలు కార్ల సీట్ల సందుల్లో, మ్యాట్ల కింద పడిపోతున్నాయి. వీటిని సకాలంలో శుభ్రం చేయక పోవడంతో జబ్బుల బారిన పడే ప్రమాదం ఉంది.



ప్రమాదకర బ్యాక్టీరియా చేరి..

కారులో ఆహారం తినేటప్పుడు పడిన పదార్థాలు బ్యాక్టీరియా ఏర్పడటానికి కేంద్ర బిందువులుగా మారుతున్నాయి. ఈకోలి వంటి ప్రమాదకర బ్యాక్టీరియా అపరిశుభ్ర కార్లలో బయటపడిందని వేర్వేరు ప్రాంతాల్లో మైక్రో బయాలజిస్టులు చేసిన అధ్యయనంలో వెల్లడింది. స్టీరింగ్, గేర్, డోర్ హ్యాండిల్స్, కారు మ్యాట్లు, సీట్ల కింద వేర్వేరు బ్యాక్టీరియాను వీరు గుర్తించారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోక పోవడం వల్ల చర్మ సంబంధ సమస్యలు, వాంతులు, డయేరియా బారిన పడే ముప్పు ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఈ బ్యాక్టీరియా కారులో తీసుకెళ్లే లంచ్ బాక్స్‌లోని ఆహారాన్ని విషతుల్యంగా మార్చే ప్రమాదముందని చెబుతున్నారు.

వెంకన్న.. దర్శనం సులువన్న

వివరాలకు
హైదరాబాద్
040 27702407,
97013 60647,
తిరుపతి
0877 2222010,
97013 76620



ఐఆర్‌సీటీసీ సరికొత్త సేవలు

ఈనాడు, హైదరాబాద్

తిరుమలలో వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఒక్కోసారి ఎంతో కష్టం. కిలోమీటర్ల మేర బారులుదీరి నిలబడి స్వామి సన్నిధికి వెళ్లాలంటే చాలా ప్రయాసతో కూడిన పని. అలాంటి ఇబ్బందులేవీ లేకుండా.. ఇలా వెళ్లి అలా వచ్చేయడానికి ఐఆర్‌సీటీసీ(ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్) సరికొత్త సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. తిరుమల దర్శనానికి హైదరాబాద్ నుంచి నేరుగా విమానంలో తీసుకెళ్తున్న ఐఆర్‌సీటీసీ.. తిరుపతి నుంచి కూడా ప్రత్యేకంగా యాత్రలను ఏర్పాటు చేసింది. తిరుపతిలో కాలు మోపగానే మీకు ఏసీ వాహనం అందుబాటులో ఉంటుంది. మీరు తయారయ్యాక నేరుగా శ్రీవారి దర్శనానికి రోడ్డు మార్గంలో తీసుకెళ్తారు. ఆ తర్వాత తిరుచానూరు యాత్ర ఉంటుంది. అక్కడ పద్మావతి అమ్మవారి దర్శనం అయిన వెంటనే తిరిగి మిమ్ములను తిరుగు ప్రయాణ కేంద్రం వద్దకు తీసుకెళ్లి వదిలిపెడతారు. తమకు ప్రతి రోజు ఉన్న దర్శన కోటాలో వీరిని తీసుకెళ్లి శ్రీవారి దర్శనం ముగించేలా చూస్తామని ఐఆర్‌సీటీసీ జాయింట్ జీఎం ఎన్. సంజీవయ్య తెలిపారు.



శ్రీబాలాజీ దర్శనం ప్యాకేజీ

తిరుపతి, తిరుమల, తిరుచానూరు దర్శనం. తిరుపతి రైల్వే స్టేషన్ నుంచి తిరుమలకు తీసుకెళ్తారు. శీఘ్ర దర్శనం, తిరుమల నుంచి తిరుపతికి తర్వాత తిరుచానూరులో పద్మావతి అమ్మవారి దర్శనం, తిరిగి రైల్వే స్టేషన్‌కు చేర్చుతారు. ఇందుకు 7 నుంచి 12 మంది ఉంటే ఒక్కో టిక్కెట్ ధర రూ. 885, నలుగురి నుంచి ఆరుగురు ప్రయాణించాలంటే ఒక్కో టిక్కెట్ ధర 980, ముగ్గురికి ప్రత్యేక వాహనం కావాలనుకుంటే ఒక్కో టిక్కెట్ ధర రూ. 1085 ఉంటుంది. ఇద్దరికైతే రూ. 1425 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అదే ఒక్కరే వెళ్లాలనుకుంటే రూ. 2450 చెల్లించాలి.



శ్రీ వేంకటేశ్వరం ప్యాకేజీ (కంఫర్ట్)

తిరుపతి, తిరుమల, తిరుచానూరు సౌకర్యవంతమైన(కంఫర్ట్) ఏసీ ప్రయాణం, బాలాజీ దర్శనం, వసతి, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనంతో కలిసి ఒక గైడ్ కూడా ఉంటాడు. ఇందుకు ఒక్కరే గదిలో బస చేయాలనుకుంటే రూ. 3386, ఇద్దరు కలిసి ఉండాలంటే చెరి రూ. 2707, ముగ్గురు కలిసి ఉండాలంటే.. ఒక్కొక్కరికీ రూ. 2604, ఐదేళ్ల నుంచి 11 ఏళ్ల లోపు పిల్లలకు బెడ్ సౌకర్యం కూడా ఉండాలనుకుంటే రూ. 2397, బెడ్ అవసరం లేకుంటే రూ. 2026లు చెల్లిస్తే సరిపోతుంది.

శ్రీ వేంకటేశ్వరం ప్యాకేజీ (స్టాండర్డ్):

ఇందులో కూడా తిరుపతి, తిరుమల, తిరుచానూరు సందర్శన ఉంటుంది. ఏసీ ప్రయాణం ఉంటుంది.. కాని నాన్ ఏసీ వసతి కల్పించారు. అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఉంటుంది. గైడ్ కూడా ఉంటారు. ఒక్కరే బస చేయాలనుకుంటే రూ. 2562, ఇద్దరు కలిసి బస చేసేందుకు అంగీకరిస్తే చెరి రూ. 2191, ముగ్గురు కలిసి బస చేయదలచుకుంటే రూ. 2150 ఒక్కో టిక్కెట్ ధరను నిర్ణయించారు. 5 నుంచి 11 ఏళ్ల లోపు పిల్లాడికి వసతిలో ప్రత్యేకంగా బెడ్ కావాలనుకుంటే రూ. 2150, బెడ్ అక్కర్లేదనుకుంటే రూ. 1820 చెల్లిస్తే సరిపోతుంది.



Junior Inter
STUDY PLAN
CHEMISTRY

A top ranker says that clear cut strategy, clarity of concepts, memorising the formulae and focussed preparation are essential for grand success. Systematic planning helps to get good score in competitive exams. By doing so one can reach the goal easily.

ప్రతిభ

The 'brain of chemistry' is..

Read Chemistry regularly early in the morning in order to retain chemistry for ever. Identify most repeated VSAQs (2 Marks), SAQs (4 Marks), LAQs (8 Marks) from previous I.P.E. papers. It is comfortable to answer in LAQs, SAQs and VSAQs order for 100% score in B.I.E. Most of the times some of the VSAQs are not repeated from few lessons, so one must learn all VSAQs given at chapter end, intext, inbox and solved questions.

For Very Short Answer Questions

(SAQs - 2 Marks)

Put more efforts on States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium & Acids-bases, Alkali & Alkaline earth metals, Group 13 & 14 elements, Environmental Chemistry and Organic Chemistry.

For Short Answer Questions

(SAQs - 4 Marks)

Learn questions from States of matter, Stoichiometry, Thermodynamics, Chemical equilibrium and Acids - Bases, H_2 & Its compounds, 13th & 14th groups, Chemical bonding and Organic Chemistry.

For Long Answer Questions

(LAQs - 8 Marks)

3 LAQs are coming only from Atomic Structure, Classification of elements, Chemical bonding and Organic Chemistry.

Atomic Structure

(8 Marks)

★ **For I.P.E.:** LAQs 1) 4 Quantum numbers 2) Postulates, limitations of Bohr's model of H atom, line spectrum of H atom.

★ **For competitive exams:** Rydberg's equation, work function, K.E., P.E., T.E., de Broglie, Heisenberg's uncertainty principle related problems and concepts. Quantum numbers, shapes of orbitals, quantum mechanical model, radial nodes and angular nodes.

Classification of Elements And Periodicity in Properties

(8 Marks)

★ **For I.P.E:** LAQs 1) $I.E._1$ & $I.E_2$, Comparison, Factors effecting 2) s, p, d, f block elements 3) Periodic property def. & their variation in group & period- I.E, E.N., E.G.E., atomic radius, nature of oxides.

★ **For competitive exams:** Criss - Cross rule, position of elements, valency, types of radii, iso electronic and all the periodic properties (exceptions trends in groups, periods and both).

Chemical Bonding And Molecular Structure

(4 + 4 or 8 Marks)

We can consider this lesson as back bone of entire chemistry. Clarity of each & every concept is very important for all types of exams.

★ **For I.P.E:** LAQs 1) Hybridisation (def. & sp, sp^2, sp^3 types) 2) MOED of O_2 & N_2– their bond order & magnetic nature.

SAQs: 1) Hybridisation of PCl_5 & SF_6

2) Hydrogen bond, types

3) Dipole moment def., applications

4) Dative bond def., examples



5) Postulates of VSEPR theory.

★ **For competitive exams:** Complete MOT, VSEPR Theory, formal charge, hybridisation, Hydrogen bond, Fajan's rules, dipole moment, no. of lone pairs - bond pairs and bond parameters.

States of Matter : Gases and Liquids

(2 + 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Postulates of Kinetic molecular theory of gases 2) Deduction of gas laws: Avogadro, Boyle, Charle's, Dalton, K.E, Graham's law 3) Derivation of ideal gas equation 4) Graham's law (def. & problem) 5) Dalton's law (def. & problem) 6) 3 types of speeds (def. & problem) and solved problems 4.4 to 4.6.

★ **VSAQs:** 4, 10, 15, 18, 19, 22, 32 to 35, 42, 43, 45 and 4.7 to 4.10

★ **For competitive exams:** Vander Waal's equation, K.E., problems on 3 types of speeds, Graham's Law, Dalton's law and concepts of viscosity, Surface tension.

Stoichiometry

(2 + 4 Marks)

Stoichiometry is heart of chemistry. Art of learning physical chemistry lessons and some of the Inorganic chemistry lessons are well linked with this lesson.

★ **For I.P.E:** SAQs: 1) Balancing of redox reactions in acid medium & basic medium 2) E.F. & M.F. related problems.

★ **VSAQs:** 1, 3, 5 to 8, problems on w-w, w-v, v-v and equivalent weights solved problems: 5.1, 5.2, 5.4, 5.6 to 5.9, 5.14 law of definite proportions, law of multiple proportions.

★ **For competitive exams:** Significant figures, accuracy, precise, oxidation numbers, M, N, m, x, Eq. Wts, E.F., M.F., oxidising and reducing agents, mole concept, stoichiometric calculations.

Thermodynamics

(4 or 2 + 2 marks)

★ **For I.P.E.:** SAQs: 1) Hess's law 2) $C_p - C_v$ = R 3) Problems on types of Enthalpies.

★ **VSAQs:** 2, 14, 22, 25, 29, 32, 37 and intext questions 6.3, 6.4, 6.11, 6.12

★ **For competitive exams:** State function, path function, 1st, 2nd, 3rd laws of thermodynamics, entropy, enthalpy of formation, combustion, H, E, G related problems, criteria of spontaneity (ΔG, ΔH, ΔS linked), extensive and intensive properties.

Chemical Equilibrium & Acids - Bases

(2 + 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Lechatlier's principle (def. & synthesis of SO_3 & NH_3) 2) K_c, K_p relation for SO_3, NH_3 equilibria 3) Lewis theory 4) Buffer solutions (def, types, examples, buffer action, problems) 5) Salt Hydrolysis def. & nature of 3 types of salt solutions 6) Solubility - Solubility product - common ion effect and intext questions 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **VSAQs:** 1, 4, 5, 7, 11, 12, 13, 24, 26, 30, 31, 69. Intext Questions: 7.2, 7.5, 7.7, 7.11, 7.14, 7.15, 7.17, 7.25 to 7.28.

★ **For competitive exams:** Q_C & K_C, K_C & K_P relation, problems on pH, K_w, K_a, K_b, K_c, Ksp, buffer solutions and salt hydrolysis of different salts.

Hydrogen & Its Compounds

(4 Marks)

★ **For IPE:** SAQs: 1) Utility of H_2 as fuel 2) Temporary & Permanent hardness of water calgon (or ion exchange method). 3) All types of hydrides 4) Oxidising and reducing properties of H_2O_2. 5) Preparation of H_2O_2 by auto oxidation method & electrolytic method.

★ **VSAQs:** There is a possibility of asking two 2 marks questions like What is syn gas/ Coal gasification/ Auto protolysis/ Uses of D_2O/ M.P., B.P. of D_2O/ 3 isotopes of H/ Use of H_2 in welding of high melting metals/ Water is amphoteric in Bronsted sense/ Why B.P. of H_2O is greater than H_2S?

★ Chapter end questions: 1, 2, 4, 5, 9, 10, 11, 15, 16, 19, 33.

★ **For competitive Exams:** Types of hydrides, problems on H_2O_2 & Hardness of water. Comparison of physical properties of H_2 & D_2, H_2O & D_2O, Calgon & ion exchange methods.

Alkali & Alkaline Earth Metals

(2 + 2 Marks)

★ **For IPE:** VSAQs: Biological importance of Ca^{+2}, Mg^{+2}, Na^+, K^+, Lesson end questions: 3, 4, 5, 6, 11, 12, 14 to 28, 33, 34, 36, 37, 42, 43. Why is KO_2 is paramagnetic? What is the Oxi. state of K in KO_2?

★ **For competitive exams:** Order of hydrated ions size, order of density, SRPs, reducing strength, solubility, lattice enthalpies of IA metals, Na-K pump, IA, IIA metal solutions in NH_3 (liq.), Uses of Cu-Be, Mg-Al alloys, Mg CO_3. It is advisable to make notes of key points & trends of periodic properties (especially anamalous properties) of 1st to 18th groups.

Group -13 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E.:** SAQs: 1) Borax bead test 2) Structure of Diborane 3) Preparation & Chemical Properties of B_2H_6.

★ **VSAQs:** 1) Formula of borazine & Its common name. 2) Inert pair effect def. Stability of Tl^{+1} Salts. 3) Hybridisation of B in Borazine & Diaborane.

4. Structure of Borazole & Orthoboric acid.

★ **For competitive exams:** Physical properties, Inert pair effect, structural aspects of diborane, borax, boric acid, chemical properties of diborane, borax bead test, in text, inbox questions.



Writer:
A.N.S. Sankara Rao
Subject Expert

Group - 14 Elements

(2 + 2 or 4 Marks)

★ **For I.P.E:** SAQs: 1) Difference in properties of diamond and graphite 2) Write a short note on allotropy, catenation, inert pair effect, green house effect.

★ **VSAQs:** 1 to 31, 34d, 41, 42, 43c, 44, 45a, b, 48, 50 a, b, c, uses of Zeolites, silicones, what are fullerenes? CCl_4 doesn't dissolve in water but $SiCl_4$ dissolves. Why?

★ **For competitive exams:** Inert pair effect, uses & structures of Silicates, Silicones, Zeolites, pH of $H_2CO_3/H_2CO_3^-$ system, structure of fullerene, Types of Oxides, hydrolysis of compounds.

Environmental Chemistry

(2 + 2 Marks)

★ **For I.P.E.:** VSAQs: Sink, receptor, BOD, COD, pollutant, contaminant, TLV, Eutrophication, BOD values of clean and polluted water, DO (def. values of cold water & air), green house effect, acid rains (def., gases, causes, ill effects), chapter end questions 23, 29, 1, 2, 6, 15, 17.

★ For competitive exams: All key points.

Organic Chemistry

(2 + 4 + 4 or 2 + 8 = 10 Marks)

Organic chemistry is the 'brain of chemistry' as it is well connected to fundamentals of other lessons like chemical bonding. Highest weightage is given to this lesson. Once the logic of this lesson is known, one can score good marks in all types of exams. It is very essential to learn all the basics, concepts & their applications to score good marks in EAMCET, NEET, BITSAT, JEE Mains & Advanced like exams.

★ **For I.P.E.:** LAQs: 2 preparations & all chemical properties of C_2H_2, C_2H_4, C_6H_6

★ **SAQs:** 11 to 17, 32, 37, 39, 42, 43, 49, 57 and 59.

★ **VSAQs:** Isomers of C_3H_6O, What is polymerization? IUPAC Nomenclature (names & structures), chapter end questions: 1 to 8, 27 and solved problems 13.1 to 13.12, 13.19, 13.20 to 13.25, 13.30, 13.34, 13.36, 13.38.

★ **For competitive exams:** Identification of prefix, root word, primary & secondary suffix in organic compounds make IUPAC nomenclature easier. All named reactions, qualitative & quantitative analysis calculations, reactions, types of isomerism, conformers of ethane, electron displacement reactions, directional influence of functional groups in monosubstituted benzene, reaction mechanisms, conversions, bond parameters several revisions are required to retain Organic chemistry in mind.

జనరల్ స్టడీస్
ఎకానమీ

ప్రతిభ

భారత ప్రజాస్వామ్య ప్రస్థానంలో అతిపెద్ద పరోక్ష పన్ను సంస్కరణగా ఆవిర్భవించిన వస్తు-సేవల పన్ను (జీఎస్టీ) 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. దేశ మార్కెట్లను ఏకీకృతం చేసేలా ఒకే పన్ను విధానం రావడం వల్ల వస్తువులు ఎక్కడైనా ఒకే ధరకు లభించడమే కాకుండా, దాదాపు 17 పరోక్ష పన్నులు ఇప్పుడు ఒకే పన్నుగా అవతరించాయి. 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ప్రధాని నరేంద్ర మోదీ దీన్ని అభివర్ణించారు.

జీఎస్టీని మొదట అమల్లోకి తెచ్చిన దేశం?

జీఎస్టీ పరిణామక్రమం

జీఎస్టీ ఆలోచన 1986-87 లోనే మన దేశంలో మొగ్గ తొడిగింది. గత పదిహేడేళ్లలో సుదీర్ఘ కసరత్తు జరిగి 2017 లో అమల్లోకి వచ్చింది. 2000 లో నాటి ఎన్డీయే సర్కారు హయంలో ఏర్పాటుచేసిన ఆర్థిక సలహా కమిటీ సూచనల మేరకు అసిమ్‌దాస్ గుప్తా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారు. ఆ తర్వాత పన్ను సంస్కరణలను వేగవంతం చేసే లక్ష్యంతో 2003 లో విజయ్ కేల్కర్ నేతృత్వంలోని కమిటీ 12 వ ఆర్థిక సంఘం సూచించినట్లుగానే జీఎస్టీని తీసుకురావాలని 2005 లో సిఫారసు చేసింది. జీఎస్టీని 2010 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి తెస్తామని నాటి యూపీఏ ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అది అమలుకు నోచుకోలేదు. ఆ తర్వాత 2011 లో యూపీఏ ప్రభుత్వం లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టింది. జీఎస్టీ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి అసిమ్‌దాస్ గుప్తా తప్పుకోవడంతో కె.ఎం.మణికి ఆ బాధ్యతలు అప్పగించారు. ఇలా చాలారోజులు ఈ బిల్లు రాజకీయాల మధ్య నలిగిపోయింది. చివరికి 2015 లో లోక్‌సభలో, 2016 లో రాజ్యసభలో ఆమోదం పొంది 2017 జులై 1 నుంచి అమల్లోకి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా 160 కి పైగా దేశాల్లో అమల్లో వున్న జీఎస్టీని 1954 లో ఫ్రాన్స్ తొలిసారిగా అమల్లోకి తీసుకొచ్చింది. మన దేశంలో జీఎస్టీ మండలి 18 సార్లు సమావేశమైంది.

జీఎస్టీ అంటే...

పన్నెండేళ్ల కిందట అమల్లోకి వచ్చిన వ్యాట్ (VAT) లో ఎన్నో లోపాలు, లొసుగులు ఉండటం, వివిధ రాష్ట్రాల్లో, వివిధ రకాల పన్నులు, పన్ను రేట్లు ఉండటంతో ఒక సమగ్ర పన్ను విధానాన్ని రూపొందించాల్సి వచ్చింది. సేల్స్‌టాక్స్, సర్వీస్‌టాక్స్, సెంట్రల్ ఎక్సైజ్ డ్యూటీ, ఎంట్రీ టాక్స్, పర్చేజ్ టాక్స్ అనే రకరకాల పన్నుల స్థానంలో 'ఒకే పన్ను'గా అమల్లోకి వచ్చిందే జీఎస్టీ. దీనివల్ల దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమలవుతుంది. దేశంలో ఇప్పుడు ప్రతి వస్తువుకీ ఎక్కడైనా ఒకే శ్లాబులో పన్ను పడుతుంది. అయితే వివిధ రకాల వస్తువులు, సేవల వర్గీకరణను బట్టి వాటిపై విధించే పన్నుల శ్లాబులు దేశమంతా 0, 5, 12, 18, 28 శాతాలుగా విధిస్తారు. జీఎస్టీ పూర్తి స్వరూపాన్ని తెలుసుకుంటే అది మంచో చెడో, లాభమో, నష్టమో మనం అర్థం చేసుకోవచ్చు.

జీఎస్టీ ప్రభావం... అంచనా

సాధారణ పౌరుడి మీద ఈ కొత్త పన్ను ప్రభావం ఎలా ఉండబోతోంది? అసలు సామాన్యుడికి అంతిమంగా ఒరిగేదేంటన్న ప్రశ్న చిక్కుముడిలాగే మిగిలిపోయినా వినియోగదారుడే రాజు అనే జీఎస్టీ మౌలిక స్ఫూర్తి సాకారం కావడానికి, దాని ప్రతిఫలాలు పొందడానికి కొంతకాలం వేచిచూడక తప్పదు. ఆర్థికమంత్రి అరుణ్ జైట్లీ నేతృత్వంలోని జీఎస్టీ మండలి ముందు మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సామాన్యులు రోజువారీ ఉపయోగించే వస్తువుల్లో 81% సున్నా నుంచి 18% లోపు పన్ను పరిధిలోకి వచ్చాయి. తద్వారా సంస్థలు పన్ను ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తున్నాయో లేదో చూడటానికి 'యాంటీ ప్రాఫిటీరింగ్' కమిటీ పనిచేస్తుంది. ఈ కమిటీకి ధరలు తగ్గించని సంస్థల లైసెన్స్‌ను రద్దు చేసే హక్కు ఉంటుంది.

అలాగే సంస్థలకు 'ఇన్‌పుట్ క్రెడిట్' వల్ల ఉత్పత్తి వ్యయం తగ్గుతుంది. వ్యాట్‌లో వివిధ దశల్లో విధించే పన్ను స్థానంలో జీఎస్టీ రావడం వల్ల ఒకే పన్ను విధానం అమలవుతోంది. దీంతో లభించే ఇన్‌పుట్ క్రెడిట్ పన్ను చెల్లింపులను ప్రోత్సహిస్తుంది. ఉదాహరణకు, ఒక వ్యాపారి దగ్గర 1000 రూపాయలకి ఒక వస్తువును కొని, దాన్ని 1500 కి తిరిగి అమ్మితే, రెండో వ్యాపారి పై 500 రూపాయలకు పన్నుకడితే సరిపోతుంది. మొదటి 1000 రూపాయలకు మొదటి వ్యాపారే పన్నుకట్టాడు కాబట్టి, రెండో వ్యాపారికి ఇన్‌పుట్ క్రెడిట్ లభ్యమవుతుంది. ఇది సంస్థలకు పన్ను భారాన్ని తగ్గిస్తుంది.

అలాగే ఒక వస్తువు ఏ ప్రాంతంలో తయారైనా, అది చివరిగా ఏ ప్రాంతంలో వినియోగమవుతుందో, ఆ ప్రాంత రాష్ట్రానికే దాని తాలూకు పన్ను దక్కుతుంది. తత్ఫలితంగా ఎక్కువ కొనుగోలు శక్తి ఉన్న రాష్ట్రాలకు పన్నుల ఆదాయం ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అలాగే గతంలో వేర్వేరు రాష్ట్రాల మధ్య సరకు రవాణా పన్నులు ఎక్కువగా ఉండటంతో చిన్న రాష్ట్రాలు వెనకడుగు వేసేవి. ఇప్పుడు వెనకబడిన రాష్ట్రాలు తమ ఉత్పత్తులను దేశవ్యాప్తంగా రవాణా చేయగలుగుతాయి. దేశంలో ఎగువ మధ్యతరగతి ప్రజలు, సంపన్నులపైనా, చిన్న వ్యాపారులపైనా, ప్రముఖ బహుళజాతి సంస్థలపైనా జీఎస్టీ భారంగానే ఉందనవచ్చు. ఎంట్రీటాక్స్ రద్దుతో చెక్‌పోస్టుల్లో అవినీతికి అడ్డుకట్ట పడుతుందని చెప్పవచ్చు. ప్రతి వ్యాపారి, సంస్థ పన్ను రిటర్నుల నిర్వహణంతా పూర్తిగా ఆన్‌లైన్‌లోనే చేయాలనే నిబంధన ఉండటంతో దీనిలో నమోదు చేసుకున్న ఏ వ్యాపారీ పన్నుల నుంచి తప్పించుకోలేడు. కాబట్టి వ్యవస్థలో నల్ల ధనం ఎంతో కొంత తగ్గే అవకాశం ఉంది. అలాగే పన్ను చెల్లింపుదార్లకు జీఎస్టీ బిల్లు రాయితీలు, ప్రయోజనాలు కల్పిస్తుండటంతో సంస్థలు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకునేందుకు సన్నద్ధత వ్యక్తం చేస్తాయి. జీఎస్టీ పరిధిలోకి వచ్చే ప్రతి వ్యాపారికీ జీఎస్టీ కంప్లయిన్స్ రేటింగ్ లభిస్తుంది. సంస్థలు ఈ రేటింగ్ పెంచుకునే క్రమంలో సమర్థంగా పనిచేస్తాయి. మన జీడీపీలో పన్నుల వాటా పెరుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే ప్రస్తుత మన జీఎస్టీ రేట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రాబోయే కాలంలో పన్నుల ఆదాయం, పన్ను చెల్లింపుదారుల సంఖ్య పెరగడం వల్ల పన్నురేట్లు తగ్గే అవకాశం ఉంది. ఈ చారిత్రాత్మక పన్ను వల్ల సామాన్యులు కొన్ని లాభాలను అందుకోవడమే కాదు, కొన్ని త్యాగాలకు సిద్ధపడకా తప్పదు. కొన్ని వస్తువులపై పన్ను భారం తగ్గినట్లు కనిపించినా సేవా పన్నుల రూపంలో తిరిగి రాబట్టుకోవడం జీఎస్టీ ప్రత్యేకత.



రచయిత
- దాడి నారాయణరావు
అసిస్టెంట్ ప్రొఫెసర్

జీఎస్టీ స్వరూపం - అమలు

వస్తువు తయారీ నుంచి వినియోగదారుడికి చేరేవరకూ వివిధ దశల్లో అదనపు విలువపై పన్నుభారం పడటం జీఎస్టీ ప్రత్యేకత. సరఫరాదారుడు లేదా వినియోగదారుడు ఉన్న ప్రదేశంలో పన్ను వసూలుచేసే 'గమ్యం ఆధారిత' పన్ను దీనిలో భాగం. జీఎస్టీ మండలి సిఫారసు మేరకు కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలు జీఎస్టీ రేట్లను ప్రకటిస్తాయి. అంటే ఒక వస్తువు లేదా సేవపై పన్ను తగ్గించాలన్నా పెంచాలన్నా అది జీఎస్టీ కౌన్సిల్‌కే సాధ్యం. ఈ మండలిలో కేంద్ర ఆర్థికమంత్రి ఛైర్మన్‌గా, రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. 0, 5, 12, 18, 28 శాతం పన్నురేట్లతో పాటు, బంగారం, బంగారు ఆభరణాలపై 3% ప్రత్యేక జీఎస్టీని ప్రతిపాదించారు. కొన్ని వస్తువులపై ప్రత్యేక సెస్సులు విధించి ఇలా వసూలైన ఆదాయాన్ని జీఎస్టీ అమలుతో ఆదాయాన్ని కోల్పోతున్న రాష్ట్రాలకు నష్టాన్ని భర్తీ చేయటానికి కేటాయిస్తారు. ద్వంద్వ జీఎస్టీ విధానాన్ని, సమీకృత జీఎస్టీ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ సదుపాయంతో పన్నుపై పన్ను లేకపోవడం వల్ల పన్నుల పరిధి విస్తృతమై, ధరలు తగ్గి, పన్ను ఆదాయం పెరిగే అవకాశం ఉంటుంది. జీఎస్టీతో రాష్ట్రాల పన్ను రాబడి తగ్గితే, దాన్ని వచ్చే అయిదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది. జీఎస్టీ అమలుకు 'జీఎస్టీ నెట్‌వర్క్' (GSTN) పేరుతో లాభాపేక్షలేని ఒక సంస్థను ఏర్పాటు చేశారు. ప్రభుత్వానికి - వ్యాపారులకు మధ్య, కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జీఎస్టీ అమలు విషయంలో ఏదైనా వివాదం తలెత్తితే దాని పరిష్కారానికి జీఎస్టీ కౌన్సిల్ ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తుంది.

రూ.20 లక్షల కంటే అధిక వార్షిక వ్యాపారాదాయం ఉన్నవారంతా జీఎస్టీ పరిధిలోకి వస్తారు. దిగుమతులను అంతర్రాష్ట్ర లావాదేవీగా పరిగణించి IGST విధిస్తారు. ఎగుమతుల మీద జీఎస్టీ ఉండదు. సెక్యూరిటీ లావాదేవీలకు, SEZ యూనిట్లకు జీఎస్టీ నుంచి మినహాయింపు ఇచ్చారు. అలాగే మద్యం, పెట్రోలియం ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న పన్నులనే విధిస్తారు. వీటిని జీఎస్టీ పరిధిలోకి తీసుకురాలేదు. వీటిని ఎప్పుడు తీసుకురావాలనే అంశంపై జీఎస్టీ కౌన్సిల్ భవిష్యత్తులో నిర్ణయం తీసుకుంటుంది.

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

రద్దయ్యే కేంద్ర పన్నులు..
కేంద్ర ఎక్సైజ్ డ్యూటీ, అదనపు ఎక్సైజ్ డ్యూటీ, కౌంటర్ వెయిలింగ్ డ్యూటీ (CVD) ప్రత్యేక అదనపు కస్టమ్స్ డ్యూటీ, సేవాపన్ను.

రద్దయ్యే రాష్ట్ర పన్నులు..
రాష్ట్ర వ్యాట్ (VAT), కేంద్ర అమ్మకం పన్ను, విలాస సుంకం, ప్రవేశ పన్ను, వినోద పన్ను (స్థానిక సంస్థలు విధించేవి మినహా) ప్రకటనలపై పన్ను, కొనుగోలు పన్ను, లాటరీలు, పందెం, జూదంపై పన్ను.

జీఎస్టీపై అపోహలు - వివిధ రంగాలపై ప్రభావం

దేశంలో అన్ని రంగాల పురోగమనమే ధ్యేయంగా దూసుకొచ్చిన జీఎస్టీ సమాఖ్య స్ఫూర్తికి చక్కటి ఉదాహరణ. వివిధ రాష్ట్రాల మధ్య ఆరోగ్యకర పోటీకి ఆస్కారమిస్తుంది. అయితే ఏదైనా కొత్త సంస్కరణ అమల్లోకి వచ్చినప్పుడు కొన్ని రంగాలపై సానుకూల, మరికొన్నింటిపై ప్రతికూల ప్రభావం చూపించవచ్చు. మరికొన్నింటిపై ఏ విధమైన ప్రభావం ఉండకపోవచ్చు. అయితే జీఎస్టీ అమల్లో ప్రభుత్వ కృషితో పాటు పన్ను చెల్లింపుదార్లు, వ్యాపారుల సహకారం ముఖ్యం. దాదాపు 130 కోట్ల మంది జనాభా, 2.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశాన్ని ఏకీకృతంగా రూపుదిద్దడం సామాన్యమైన విషయం కాదు. స్వాతంత్ర్యానంతరం అమల్లోకి వచ్చిన అతిపెద్ద పరోక్ష పన్నుల సంస్కరణగా దీన్ని ప్రశంసిస్తున్నారు. అయితే జీఎస్టీ వల్ల ధరలు పెరుగుతాయనేది అపోహ మాత్రమే. నిత్యావసరాలు, ఆహార పదార్థాలపై పూర్తిగా పన్ను తొలగించారు. రాష్ట్రాలకు ఆదాయం తగ్గినా 2015-16 ఆర్థిక సంవత్సరంలో ప్రామాణికంగా వచ్చిన రాబడికి 14% అదనంగా ఇస్తారు. ఏటా ఇలా లెక్కించి లోటును భర్తీచేస్తారు. వ్యాపారులకు ఆన్‌లైన్‌లో నమోదు వల్ల పన్ను విధానం మరింత సరళీకృతమవుతుంది. రాష్ట్రాలకు పన్నుల ద్వారా వచ్చే రాబడిలో జీఎస్టీ పరిధిలోకి వచ్చేది 38 శాతం వరకు మాత్రమే ఉంటుంది. కొత్త వ్యవస్థలోకి మారడానికి కంపెనీలు ఏకకాల భారీ వ్యయాలను మోయాల్సి ఉన్నా దీర్ఘకాలంలో లాభాలే పొందుతాయి. రవాణా కంపెనీలకు అత్యధిక ప్రయోజనం ఉంటుంది. రాష్ట్రాలకు సేవా పన్నుల నుంచి అదనపు రాబడి వస్తుంది.

జీఎస్టీ వల్ల ఎఫ్ఎంసీజీ (FMCG) దీర్ఘకాలంలో ప్రయోజనం కలిగి సరఫరా మెరుగుపడి, 81 శాతం ఉత్పత్తులకు మేలు కలుగుతుంది. అయితే బ్యాంకింగ్, బీమా, టెలికాం సేవలు మరింత ప్రియం కానున్నాయి. ఆభరణాల ధరలు స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. వాహన రంగంలో విలాసవంతమైన కార్లపై పన్నుభారం తగ్గే అవకాశం ఉంది. అయితే జీఎస్టీ మండలి దీనిపై సమీక్ష జరిపితే, భవిష్యత్తులో వాహన రంగ ధరల్లో స్వల్పహెచ్చు తగ్గులు సంభవించవచ్చు. ఎలక్ట్రానిక్స్ రంగంపై జీఎస్టీ ప్రతికూల ప్రభావం చూపించే అవకాశం ఉంది. బొగ్గుపై పన్నురేటు తగ్గడంతో సిమెంట్‌పై జీఎస్టీ ప్రభావం స్వల్పంగానే ఉంది. ఇనుము, ఉక్కు రంగాలకు కొంత సానుకూలత ఉంది.

ఇటీవల జీఎస్టీ మండలి సమావేశంలో అదనంగా 66 రకాల వస్తువులపై పన్నుపోటును జీఎస్టీ మండలి ఉపసంహరించింది. అలాగే జీఎస్టీ రాక ముందు వివిధ రాష్ట్రాలు చేపట్టిన వివిధ అభివృద్ధి, ఉత్పాదక ప్రాజెక్టులపై ఈ రేట్ల ప్రభావాన్ని జీఎస్టీ మండలి సమీక్షించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆయా ప్రాజెక్టులను అప్పటి పన్నురేట్లకు అనుగుణంగా చేపట్టారు. అలాగే సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన ఇ-వే బిల్లుల విధానానికి తాజాగా ఇటీవల దిల్లీ జీఎస్టీ సదస్సులో మార్గం సుగమం చేశారు. ముందు దూరంగా ఉండిపోయిన జమ్మూ-కశ్మీర్‌ను ఈ పన్ను పరిధిలోకి తేగలిగారు.

12 వందలకు పైగా వస్తువులు, అయిదువందల రకాల సేవలకు ఇతమిద్ధంగా పన్నురేట్లు ఖరారైనా శ్లాబులో వర్గింపజేయడంలో నెలకొన్న గందరగోళాన్ని రానున్న కొద్ది నెలల్లో పరిష్కరించాలి. గతంలో సుబ్రహ్మణ్యన్ కమిటీ అన్ని రకాల వస్తువులు, సేవలపై ఏకరూప పన్ను 15 - 15.5% ఉండాలని ప్రతిపాదించింది.

పన్నురేట్లు హేతుబద్ధ స్థాయిలో ఉంటే, చెల్లింపులు స్వచ్ఛందంగా, నిజాయతీగా జరుగుతాయని 'ఆడంస్మిత్' ఏనాడో పేర్కొన్నారు. శ్లాబుల సంఖ్యను కనిష్ఠ స్థాయికి కుదించి, పన్నురేట్లను సహేతుకంగా స్థిరీకరించే దీర్ఘకాలిక లక్ష్యంతో ముందడుగు వేస్తే జీఎస్టీ ధ్యేయం నెరవేరినట్లే.

మాదిరి ప్రశ్నలు

1. వస్తు, సేవల పన్ను ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
1) 2017 జనవరి 1 2) 2017 మార్చి 1
3) 2017 ఏప్రిల్ 1 4) 2017 జులై 1

2. జీఎస్టీని 'గుడ్ అండ్ సింపుల్ టాక్స్'గా ఎవరు అభివర్ణించారు?
1) నరేంద్ర మోదీ 2) అరుణ్ జైట్లీ
3) ప్రణబ్ ముఖర్జీ 4) ఎం. వెంకయ్యనాయుడు

3. జీఎస్టీ మండలి (GST Council) కి నేతృత్వం వహించేదెవరు?
1) రాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) కేంద్ర ఆర్థికమంత్రి 4) కేంద్ర పరిశ్రమల మంత్రి

4. జీఎస్టీని 1954 లో మొదటిసారిగా అమల్లోకి తెచ్చిన దేశం ఏది?
1) ఇంగ్లండ్ 2) ఫ్రాన్స్ 3) జర్మనీ 4) ఇటలీ

5. జీఎస్టీలో విధించే వివిధ రకాల పన్ను శ్లాబుల శాతం ఎంత?
1) 4, 11, 17, 27 2) 5, 12, 18, 28
3) 6, 13, 19, 29 4) 7, 14, 20, 30

6. ప్రస్తుతం మన దేశ జీడీపీ (GDP) లో పన్నుల వాటా ఎంత?
1) 14% 2) 15% 3) 16% 4) 17%

7. జీఎస్టీఎన్ (GSTN) మొదటి ఛైర్మన్ ఎవరు?
1) నవీన్ కుమార్ 2) ప్రకాష్ కుమార్
3) నితిన్ మిశ్రా 4) రాజీవ్ కుమార్

8. జీఎస్టీలో భాగంగా దేశంలో విధించే పన్ను రూపాలు ఏవి?
1) CGST 2) SGST 3) IGST 4) పైవన్నీ

9. జీఎస్టీల పరిధిలోకి వచ్చే వార్షిక వ్యాపారాదాయ పరిమితి ఎంత?
1) రూ. 10 లక్షలు 2) రూ. 15 లక్షలు
3) రూ. 20 లక్షలు 4) రూ. 25 లక్షలు

10. జీఎస్టీ కోసం రాజ్యాంగంలో సవరించిన ఆర్టికల్ ఏది?
1) 278 ఎ (1) 2) 299 ఎ (1)
3) 279 ఎ (1) 4) 280 ఎ (1)

11. జీఎస్టీ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రథమంగా రాటిఫై (Ratify) చేసిన రాష్ట్రం ఏది?
1) హరియాణా 2) అసోం
3) గుజరాత్ 4) పంజాబ్

12. 1 జులై 2017 న ఏ రాష్ట్రంలో జీఎస్టీ అమలు ప్రారంభం కాలేదు?
1) పశ్చిమ్ బంగ 2) ఒడిశా
3) జమ్మూ - కశ్మీర్ 4) పైవేవీకావు

జవాబులు

1-4	4-2	7-1	10-3
2-1	5-2	8-4	11-2
3-3	6-3	9-3	12-3

హాయ్! బుజ్జీ!!

చుకుచుకు కాదు... రయ్ రయ్!

కొత్త రైలు బళ్లు వస్తున్నాయ్... బుల్లెట్టుల్లా దూసుకెళ్లిపోతాయ్... తొందరగా గమ్యాన్ని చేర్చేస్తాయ్... వివరాలు చదివేయమంటున్నాయ్...



1 మొదటి స్థానం నాదే!

- చైనాలో ప్రపంచంలోనే వేగవంతమైన రైళ్లు త్వరలోనే పట్టాలెక్కుతున్నాయి. ఎప్పుడంటే వచ్చే సెప్టెంబరు 21 నుంచే.
- బీజింగ్ నుంచి షాంఘైల మధ్యే.
- వీటిని ఫక్సింగ్ రైళ్లని పిలిచేస్తున్నారు.
- వీటి ప్రత్యేకత ఏమంటే ఇప్పుడు ఉన్న వాటి కంటే వేగంగా గరిష్ఠంగా గంటకు 400 కిలోమీటర్లకుపైగా వేగాన్ని అందుకుంటాయి. అయితే ప్రమాదాలు జరగకుండా ఉండటానికి గంటకు 350 కిలోమీటర్ల వేగంతో పరుగులు తీసేలా ఏర్పాట్లుచేశారు.
- 1250 కిలోమీటర్ల దూరాన్ని నాలుగున్నర గంటల్లోనే చేరతాయి. అంటే హైదరాబాద్ నుంచి కాశీకి వెళ్లినంత దూరం మరి!

2 ఇప్పటికిదే రారాజు!

- ఇప్పుడు నడుస్తున్న రైళ్లలో ఎక్కువ వేగంగా ప్రయాణించే రైలు ఏదబ్బా అంటే హార్మోనీ సీఆర్‌హెచ్ 380ఏ.
- గరిష్ఠంగా ఇది గంటకు 379 కిలోమీటర్ల వేగంతో పరిగెట్టేస్తుంది.
- విద్యుత్‌శక్తితో పనిచేసే ఇది చైనాలోని షాంఘై, నాన్‌జింగ్‌ల మధ్య తిరుగుతోంది.
- ఒకేసారి 494 మందిని మోసుకుపోగలదు.
- ఈ దేశానికే చెందిన సీఎస్‌ఆర్ కింగ్డో సైఫో లోకోమోటివ్ అండ్ రోలింగ్ స్టాక్ సంస్థ దీన్ని తయారు చేసింది.

3 నాదిక మూడో స్థానం!

- ఇప్పుడు పట్టాలపై పరుగులు తీస్తున్న వాటిలో రెండో వేగవంతమైన రైలు ఏజీవీ ఇటాలో.
- గరిష్ఠంగా గంటకు 359 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది.
- ఇటలీలోని రోమ్, నేపల్స్ మధ్య రాకపోకలు సాగిస్తుంది.
- ఫ్రాన్స్ సంస్థ ఆల్స్టోమ్ దీన్ని తయారు చేసింది.
- మనకు కావలిసినట్టు మార్చుకునే సీట్లు, టీవీ, వైఫై లాంటి సౌకర్యాలూ దీనిలో ఉన్నాయి.

4 భారత్‌లో..

- మన దగ్గర ఇప్పటి వరకు బుల్లెట్ రైలే లేదు. మరి కొన్నేళ్లలో దీన్ని చూడొచ్చు. అలహాబాద్, ముంబయిల మధ్య ఈ లైను పనులు జరుగుతున్నాయి.
- అయితే ప్రస్తుతం మన దేశంలో అత్యంత వేగంగా ప్రయాణించే రైలు గతిమాన్ ఎక్స్‌ప్రెస్. ఇది సెమీ హైస్పీడ్ రైలు.
- మన రాజధాని దిల్లీ, ఆగ్రాల మధ్య తిరుగుతుందిది. అంటే 233 కిలోమీటర్ల దూరాన్ని 1:45 నిమిషాల్లో చేరుకుంటుంది.
- ఇది గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

మీకు తెలుసా?

- మొదటి బుల్లెట్ రైలు పుట్టింది జపాన్‌లో.
- 1930 నుంచీ దీనిపై ప్రయోగాలు మొదలయ్యాయి.
- ఇది 1964లో పట్టాలెక్కింది.

బుల్లెట్ రైలు తర్వాతేంటి?

- బుల్లెట్ రైలే వేగమనుకుంటే దాన్ని మించినది ఇంకోటీ వస్తోందండోయ్. అదే హైపర్‌లూప్.
- గంటకు 700కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుందిది. అంటే హైదరాబాద్ నుంచి విజయవాడకు దాదాపు 20 నిమిషాల్లోపే వెళ్లిపోవచ్చు.

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Put = పెట్టు
- కపటం = మోసం

మన లోపల శత్రువు లేనంత వరకు బయటి శత్రువు మనల్ని భయపెట్టలేదు


– గౌతమ బుద్ధుడు


చిలిపి ప్రశ్న


రోజూ వెండి గ్లాసుతో నీళ్లు తాగితే ఏమవుతుంది?

- జి. అన్నాజీరావు, పొందూరు

కవలలేరి?









నవ్వుల జల్లులు!

టీచర్: శీనూ! 'రంగస్థలం' అనే పదం ఇరవై సార్లు రాయమంటే పది సార్లే రాశావేం?

శీను: నేను లెక్కల్లో కూడా వీకే టీచర్!

- బి. రామారావు, నిజామాబాద్

కిరణ్: ఎందుకు అలా డల్‌గా ఉన్నావు?

రాము: కాలికి దెబ్బ తగిలింది హోమ్‌వర్క్ చేయలేదు...

కిరణ్: కాలికి దెబ్బ తగిలితే చేత్తో రాయడానికేం?

రాము: ఆ చేత్తోనే కదరా కాలికి మందు రాసేది!

- కె. గోవింద్, ఆముదాలవలస

సరదా పదాలు

ఇక్కడున్న తెలుగు పదాల సమానార్థకాల్ని పక్కనే ఉన్న ఆంగ్ల అక్షరం ఉచ్చారణ వచ్చేలా గడులు నింపగలరా?

1. బీజం V☐☐
2. గెలుపు V☐☐
3. ఖరీదు V☐☐
4. ఆశ్చర్యం V☐☐
5. పెళ్లి V☐☐
6. అమ్మకం V☐☐
7. నమ్మకం V☐☐
8. పద్ధతి V☐☐

- ఎం. అప్పాజీకృష్ణ, బెంగళూరు

గబగబా అనండి

పళ్లెంలో అక్షింతలు, కళ్లంలో పక్షులు

సుడోకు

			6					5
	2	5			9	6		
8					2			
4	9	6		2				
	1	7	5		4	9	6	
				6		1	4	7
			4					8
		2	8			7	9	
5					1			

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3X3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

జవాబులు:

సరదా పదాలు: 1. విత్తనం 2. విజయం 3. విలువ 4. విచిత్రం 5. వివాహం 6. విక్రయం 7. విశ్వాసం 8. విధానం

కవలలేరి: ఖ,గ

చిలిపి ప్రశ్న: దాహం తీరుతుంది!

సుడోకు:

9	3	1	6	4	8	2	7	5
7	2	5	3	1	9	6	8	4
8	6	4	7	5	2	3	1	9
4	9	6	1	2	7	8	5	3
3	1	7	5	8	4	9	6	2
2	5	8	9	6	3	1	4	7
1	7	3	4	9	6	5	2	8
6	4	2	8	3	5	7	9	1
5	8	9	2	7	1	4	3	6

ఎందుకు? ఏమిటి? ఎలా?

గుడ్లగూబలు మెడల్ని ఎందుకలా తిప్పుతాయి?

ప్రశ్న: గుడ్లగూబ తన మెడను అంతలా వెనక్కి ఎందుకు తిప్పుతుంది?

- ఎం. నరేష్, 9వ తరగతి, నల్గొండ



జవాబు: గుడ్లగూబలు(owls) పగటిపూట సూర్యుని వెలుతురులో సరిగా చూడలేవు. అందువల్ల అవి రాత్రివేళల్లోనే తమ ఆహారాన్ని వేటాడుతాయి. రాత్రి వేళల్లో బాగా చూడ్డానికి అవసరమయ్యే కాంతిని రాబట్టుకోవడానికి వాటికి విశాలమైన కళ్లు వాటిలో గొట్టాల రూపంలో ఉండే కనుగుడ్లు ఉంటాయి. ఈ కనుగుడ్లు గొట్టాల రూపంలో ఉండటంతో అటూ ఇటూ కదిలించడం అంత సులభం కాదు. అందువల్ల గుడ్లగూబలు తమ తలల్ని వెనక్కి తిప్పుతాయి. వాటి మెడలో అదనంగా ఉండే ఎముకలు అలా తిప్పడానికి సాయపడతాయి. ఆ విధంగా గుడ్లగూబలు తనకు ఆహారంగా ఉండే జీవులకు ఏ మాత్రం తెలియకుండా తమ స్థానాల్లో కదలకుండానే తలల్ని 270 డిగ్రీల మేర తిప్పి వాటి ఉనికిని గుర్తించి వేటాడగలవు.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

మట్టి గణపతికి జై



మట్టి గణపతులతో విద్యార్థులు

సిద్దిపేట టౌన్: పట్టణంలోని గౌతమ్ మోడల్ పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు ముందుంటామని చాటిచెప్పారు. మట్టి గణపతి తయారీపై శిక్షణ పొంది.. వాటినే ప్రతిష్ఠిస్తామని నినదించారు. శిక్షకురాలు శానంగారి రత్నమ్మ ఆధ్వర్యంలో విద్యార్థులకు మట్టి గణపతుల తయారీపై అవగాహన కల్పించారు. ప్రతిమలను తయారు చేసిన చిన్నారులు గణేషుడికి జై కొట్టారు. హెచ్‌ఎం విద్యాసాగర్, ఉపాధ్యాయులు మట్టి గణపతుల ప్రాధాన్యాన్ని వివరించారు.

కొనసాగుతున్న సెర్ప్ సిబ్బంది సమ్మె



బిక్షాటన చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

సిద్దిపేట అర్బన్: ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నా ప్రభుత్వం తమను ఉద్యోగులుగా గుర్తించడం లేదని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ తాత్కాలిక కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి వాపోయారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన సమ్మెలో భాగంగా బుధవారం నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలో ఉద్యోగులు బిక్షాటన చేశారు. అనంతరం బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. తక్కువ జీతాలతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటోందని వాపోయారు. ప్రభుత్వం స్పందించి తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో భాస్కర్, బాలనారాయణ తదితరులు ఉన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: **ఆరాధన:** వినాయకచవితి సందర్భంగా రేపటి స్పెషల్ ఆరాధనలో కాణిపాకంలోని శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి ఆలయ విశేషాలు; శ్రీ సామవేదం ప్రత్యేక ప్రవచనం 'శ్రీ గణేశ గీత' పూజ్యశ్రీ గణపతి సచ్చిదానందస్వామీజీ వినాయక చవితి దివ్యాశీస్సులు, 06-30: **అన్నదాత**, 07-00: **ఈటీవీ న్యూస్**, 07-30: **శుభమస్తు:** శిరిడిసాయికి హారతి సమర్పిస్తే ఎలాంటి ఫలితాలొస్తాయి; ఇల్లు నిర్మించే స్థలాన్ని శుద్ధి చేయడం ఎలా? (రేపటి స్పెషల్ శుభమస్తులో బ్రహ్మశ్రీ చాగంటి విశేష ప్రవచనం 'శ్రీ వినాయకవ్రతం'; అదృష్ట భాగ్యాన్నిచ్చే శ్రీ గణేశవాస్తు వివరాలు), 08-30: **టాలీవుడ్ టైమ్**, 09-00: **ఈనాడు సినిమా: తొలిచూపులోనే...** (కల్యాణ్‌రామ్, ఆకాంక్ష).

మధ్యాహ్నం

12-00: **అభి'రుచి':** ఘుమ ఘుమలు 'దొండకాయ పల్లీ ఇగురు' మీచేతి వంట 'మిక్స్‌డ్ వెజ్ పికిల్', 'ఆలూ తోటకూర వేపుడు', జస్ట్ ఎ మినిట్ 'క్యాప్సికం ఫ్రిట్టర్స్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు.., 01-00: **స్టార్ మహిళ** (మెగా గేమ్ షో), 02-00: **అభిషేకం** (డైలీ సీరియల్), 02-30: **అత్తారింటికి దారేది** (డైలీ సీరియల్), 03-00: **సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి 2)** (డైలీ సీరియల్), 03-30: **ఆడదే ఆధారం** (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: **వసంతం** (డైలీ సీరియల్), 04-30: **జీన్స్–2** (రిపీట్), 05-30: **ఆడాళ్లా మజాకా:** రావులపాలెంలో పరవళ్లు తొక్కిన అతివల ఉత్సాహం, 06-00: **శ్రీ భాగవతం** (భక్తి రసాత్మక దృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: **ఒకరికి ఒకరు** (డైలీ సీరియల్)

రాత్రి

07-00: **సావిత్రి** (డైలీ సీరియల్), 07-30: **మనసు మమత** (డైలీ సీరియల్), 08-00: **స్వాతిచినుకులు** (డైలీ సీరియల్), 08-30: **నా పేరు మీనాక్షి** (డైలీ సీరియల్), 09-00: **ఈటీవీ న్యూస్**, 09-30: **జబర్దస్త్:** కడుపుబ్బ నవ్వించే కామెడీ షో...), 10-30: **జబర్దస్త్ జల్సాటైం...**

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 ఆనందోబ్రహ్మ రిపీట్
01:15 డిజె రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు రిపీట్
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04:30 ఎక్స్‌ప్రెస్ రాజా
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 పోవే.. పోరా
09:00 పటాస్
09:30 మైకేల్ మదన్ కామరాజు
09:45 ది బ్రేకప్ కన్సల్టెంట్
10:00 ఆనందోబ్రహ్మ
10:15 డిజె
10:30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, రా. 09:00)
★ జీవనరేఖ చైల్డ్ కేర్ - (ఉ. 09:30, మ. 2:00, సా. 04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖ జీవనం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30).
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: కాబోయే అల్లుడు (రాజేంద్రప్రసాద్, కల్పన), 10-00: మార్నింగ్ షో: హంతకులొస్తున్నారు జాగ్రత్త! (రామకృష్ణ అంజలి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: ఆడుతూ పాడుతూ... (శ్రీకాంత్, సునీల్), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: జీవితమే ఒక సినిమా (వరుణ్‌రాజ్, గీతాంజలి), రాత్రి: 7-00: ఫస్ట్ షో: రామరాజ్యం (జగ్గయ్య, సావిత్రి), 10-00: యువ దర్శకుడు హను రాఘవపూడితో గుర్తుకొస్తున్నాయి...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ క్రేప్స్ & తెలగపిండి రవ్వ బాత్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడో క్రిస్ప్స్ & తెలగపిండి మిక్స్‌డ్ వెజిటబుల్ ఊతప్పం, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – అటుకుల బర్ఫీ & కరివేపాకు అన్నం, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పన్నీర్ మఖనీ రైస్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (వృద్ధ వయసు వారికోసం) – ఫిష్ కర్రీ విత్‌అవుట్ ఆయిల్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - అక్కి రోటీ & రాజంకి చట్నీ, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా - మూరీ ఘూంటో (బెంగాలీ క్యూసైన్), మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – బెల్లం రవ్వ హల్వా, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - కేరళ స్టైల్ చికెన్ కర్రీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - షెజ్వాన్ బ్రొకోలీ పీనట్ టిక్కీ, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్) – జపనీస్ ఫిష్ సూప్ అండ్ ప్రాన్స్ & ఫిష్ క్యాబేజి, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - బచ్చలికూర అవపెట్టిన కూర పులుసు, మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ – పన్నీర్ టమాటో మసాలా, మ.2.30: చోటా షెఫ్ – పొటాటో క్యాబేజి బాల్స్, మ.3.30: భళా మిస్టర్ బ్రహ్మచారి – స్వీట్‌కార్న్ మష్రూమ్ సూప్, మ.5.15: స్నాక్స్ - బ్రెడ్ దహీ వడ.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, కొమ్ముచిక్కల, పశ్చిమగోదావరి జిల్లా, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి, 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360^{0}, 08-30 యువ, 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీసంగతి!, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360^{0}, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ విజయ గణపతి ఆలయం, ఖమ్మం, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: మధుమేహం... ఆధునిక చికిత్సలు, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జైకిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360^{0}, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 24-08-2017

SVBC (TTD) — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడ సేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగళు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రీపీట్), **సాయంత్రం:** 04-30 వినాయక పూజావిధానం, 05-00 లైవ్ ఎస్.డి. సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 పత్రిపూజ - ఆరోగ్యం, 08-00 నేను - నాస్వామి, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 జ్యోతి గణేష్ ఆలయం, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 వినాయక వైభవం.

భక్తి TV — **ఉదయం:** 06-00 సాయి హారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 సాయిగీతామృతం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 గణపతి వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 11-00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 పుణ్యక్షేత్రం, 05-00 గణపతి కటాక్షం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీగణేశస్తోత్రం, 06-30 ఖైరతాబాద్ గణేష్ దర్శనం (లైవ్) **రాత్రి:** 07-00 జయ గణనాయక.. వినాయక (లైవ్), 08-00 వినాయకాయ విద్మహే, 08-30 గణపతి క్షేత్ర వైభవం, 09-00 శ్రీగణేశాయ నమః, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 శ్రీగణేశస్తోత్రం.

Z తెలుగు — **ఉదయం:** 07-30 శుభమస్తు, 08-00 సినిమా: దమ్ము, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం రిపీట్, 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్దమందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాలముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: భీమవరం బుల్లోడు.

maa — **ఉదయం:** 06-30 సిల్వర్ స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: డాన్, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమపువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: షిరిడి సాయి, **సాయంత్రం:** 05-30 ఒకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీ కళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — **ఉదయం:** 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా:బంగారం , **మధ్యాహ్నం:** 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: గుండె ఝల్లుమంది, **సాయంత్రం:** 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు, 10-00 సినిమా: గోలీమార్.

కలుపు మందుల వాడకంలో జాగ్రత్తలు



వ్యవసాయ రంగంలో కూలీల సమస్య వల్ల పంటల్లో కలుపు నివారణకు కలుపు మందుల వాడకం వినియోగం పెరుగుతోంది. కలుపు మందుల పిచికారీలో జాగ్రత్తలు పాటించకపోతే రైతులకు ఆర్థిక నష్టంతోపాటు కలుపు నివారణ కూడా సరిగా జరగదని ఖమ్మం ఏరువాక్ డాట్ సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్. శ్రీనివాసరావు తెలిపారు.

వాడకంలో జాగ్రత్తలు: ★ గాలి ఎదురుగా పిచికారి చేయకూడదు. ★ గాలి వేగం అధికంగా ఉన్నప్పుడు పిచికారీ చేయకూడదు. ★ పక్క పొలాల్లో పత్తి, కూరగాయలు, ఆకుకూరలు ఉన్నప్పుడు 2,4-డి సంబంధిత రసాయనాలు వాడకూడదు. ★ చాళ్లలో పిచికారీ చేసేటప్పుడు పైరు మీద పడకుండా కలుపు మొక్కల మీద మాత్రమే పడే విధంగా పిచికారీ చేయాలి. ★ ఏపైరుకు సిఫారసు చేసిన మందును ఆ పైరుకు మాత్రమే వాడాలి. ★ సిఫారసు చేసిన మోతాదుకు మించి వాడకూడదు. ★ కలుపు నిర్మూలనకు రసాయనాలను ఇతర సస్యరక్షణ మందులతో కలిపి వాడకూడదు. ★ కలుపు మందులు వాడినప్పటికీ వంద శాతం కలుపు నిర్మూలన సాధ్యం కాదు. అవసరాన్ని బట్టి అంతరసేద్యం చేసి మిగిలిన కలుపును నివారించాలి. ★ సస్యరక్షణ మందుల వాడకంలో మాదిరిగా కలుపు మందులను వాడే సమయంలో కూడా జాగ్రత్తలు పాటించాలి. ★ పిచికారీ చేసేటప్పుడు పొగతాగకూడదు. తమలపాకు, వక్క పొడి నమలకూడదు. ★ కలుపు మందులు పిచికారీ చేసే సమయంలో నేలలో తగినంత తేమ ఉండాలి. ★ పొలంలో ఉన్న కలుపు మొక్కలను బట్టి కలుపు మందులను ఎంపిక చేసుకొని పిచికారీ చేసుకోవాలి. ★ మందు వాసన పీల్చకుండా ముఖానికి ముసుగు ధరించాలి. ★ శరీరంపై మందు పడితే వెంటనే సబ్బుతో కడుక్కోవాలి. ★ మందు పిచికారీ లేదా చల్లేటప్పుడు, రైతు విషప్రభావానికి గురైతే వెంటనే డాక్టర్ దగ్గరకు ఉపయోగించిన మందు డబ్బాతో సహా తీసుకెళ్తే వైద్యుడు విరుగుడు మందును ఇవ్వగలుగుతాడు. ★ రసాయనాలను చేతితో కలుపకూడదు. మందు పిల్లలకు అందకుండా జాగ్రత్త పడాలి. ★ పైరు పిలకదశ, వెన్ను దశలో ఈ మందులు వాడకూడదు. ★ తేలిక, గరప నేలల్లో తక్కువ మోతాదులోనూ, సేంద్రియ పదార్థాలు ఎక్కువగా ఉన్న నల్లరేగడి నేలల్లో ఎక్కువ మోతాదులో మందులు వాడాలి. ★ కలుపు మందులు వాడేందుకు స్ప్రేయర్లను ప్రత్యేకంగా వాడాలి.

– న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

మొక్కజొన్నలో కాండంతొలిచే పురుగు



కాండంతొలిచే పురుగుల వల్ల మొక్కజొన్నకు 40-50 శాతం పంటనష్టం వాటిల్లుతుంది. రైతులు పంట ప్రారంభం నుండే జాగ్రత్తలు తీసుకుంటే కాండంతొలిచే పురుగు బెడద తగ్గుతుంది.

★ మొక్క మొలకెత్తిన 10-40 రోజుల వరకు ఈ పురుగు ఆశిస్తుంది.

★ దీని తల్లి రెక్కల పురుగులు పంట లేని కాలంలో కలుపు మొక్కలు మీద, పొలం గట్లమీద గుడ్లు పెడతాయి.

★ ఇవి 5-6 రోజుల్లో పొదిగి పిల్ల లార్వాలు బయటకువస్తాయి. ఈ పిల్ల పురుగులు మొదట ఆకులపై పత్రపరితాన్ని గోకి తింటాయి. తరువాత ఆకు ద్వారా కాండం లోపలికి చేరుకుంటాయి.

★ కాండం లోపల పదార్థాన్ని కూడా గోకి తినడం వల్ల ఆకులు విచ్చుకున్నప్పుడు పొడవాటి చిల్లులు వరుస క్రమంలో కనిపిస్తాయి.

★ లార్వాలు ఎదుగుతున్న కొద్దీ లోపల అంకురం తినడం వల్ల మొవ్వు ఎండిపోతుంది. మొవ్వు చేత్తో పీకితే సులువుగా ఊడి వస్తుంది. దీనిని 'డెడ్‌హార్ట్' అంటారు.

★ కాండం లోపల చూస్తే గుండ్రని లేదా 'ఎస్' ఆకారపు సొరంగాలు ఏర్పడుతాయి. మొక్కలు చనిపోయి పంటకు తీవ్రనష్టం వాటిల్లుతుంది.

నివారణ: పొలంలో కలుపు మొక్కలు చెత్త-చెదారం లేకుండా శుభ్రంగా ఉంచాలి.

★ పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.

★ కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకు సుడుల్లో వేయాలి. పురుగును సమర్థవంతంగా నివారించగలుగుతాం.

★ పైరు మొలకెత్తిన 10-12 రోజులకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ., 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేస్తే పురుగును సమర్థవంతంగా నివారించవచ్చు.



సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిశోధన కేంద్రం గది ఇదే..

సాహితీ వికాసం.. తెలంగాణ సౌరభం

- తెలంగాణ సాహిత్య పరిశోధన కేంద్రం నేడు ప్రారంభం
- యూజీ స్థాయిలో రాష్ట్రంలోనే తొలి కేంద్రం
- సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందుబాటులోకి..

ఎందరో మహానుభావులు.. వారు రాసిన విలువైన సాహితీ సంపద నిల్వ చేసేందుకు వసతులు కరవై.. ఆదరణకు నోచుకోక కనుమరుగవుతోంది. వెలుగులోకి రాని సాహితీవేత్తలు, కవులు.. సరైన వేదిక లేక గుర్తింపు అందుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో వారికి పెద్దపీట వేసేలా.. విద్యార్థులను ప్రోత్సహిస్తూ పరిశోధనల వైపు మళ్లించేలా పరిశోధన కేంద్రం ప్రారంభం కానుంది. ఆసక్తి కలిగిన వారిని పరిశోధన వైపు ప్రేరేపించేలా.. నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేయనుంది. డిగ్రీ స్థాయి నుంచే సాహిత్యంపై ఆసక్తి పెంపొందించి.. పరిశోధనలపై అభిరుచి కలిగించడమే లక్ష్యంగా సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ సాహిత్య పరిశోధన కేంద్రం అందుబాటులోకి రానుంది. ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో కేవీ రాఘవాచారి స్మారక సాహిత్య పీఠం పేరిట తెలంగాణ సాహిత్య పరిశోధనా కేంద్రం నేడు ప్రారంభం కానుంది. విశ్వవిద్యాలయాలు మినహాయించి.. డిగ్రీ కళాశాల స్థాయిలో మరెక్కడా లేని విధంగా సాహిత్య పరిశోధన కేంద్రం ప్రారంభించనున్న వైనంపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..

న్యూస్‌టుడే, సిద్దిపేట టౌన్

సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్నో ప్రత్యేకతల సమాహారం. ముఖ్యమంత్రి సహా పలువురు ప్రముఖులను అందించిన ఘనత సొంతం. ఈ క్రమంలోనే మరో ప్రత్యేకతను సంతరించుకోనుంది. తొలిసారిగా యూజీ స్థాయిలో పరిశోధన కేంద్రాన్ని ప్రారంభించనుంది. కేవీ రాఘవాచారి స్మారక సాహిత్య పీఠం పేరిట తెలంగాణ సాహిత్య పరిశోధన కేంద్రం ప్రారంభమవనుంది. ఈ మేరకు పూర్వ ఆచార్యులు కేవీ రాఘవాచారి కుమారుడు, ప్రభుత్వ సలహాదారు కేవీ రమణాచారి రూ.లక్ష అందజేశారు. రమణాచారి కళాశాల పూర్వ విద్యార్థి కావడం విశేషం. ఈ కేంద్రం ద్వారా విద్యార్థులను ప్రోత్సహించనున్నారు. తొలుత సుమారు 2 వేలకు పైగా ప్రాచీన, పురాతన, ఆధునిక, వివిధ రకాల పుస్తకాలను అందుబాటులోకి తేనున్నారు. ఇందుకు నీల్ కమల్ పబ్లికేషన్ వారు తమ సహకారంగా రూ.20 వేల విలువైన పుస్తకాలను అందజేశారు. ప్రముఖ కవి దివంగత కనపర్తి రామాచంద్రాచార్యులు సేకరించిన అరుదైన గ్రంథాలు, పుస్తకాలు, విశ్రాంత ఉపాధ్యాయులు జయపాల్‌రావు సేకరించిన పుస్తకాలను గతంలో పట్టణంలోని శుభోదయ విద్యాలయానికి అందజేయగా.. వాటిని పరిశోధన కేంద్రానికి పాఠశాల కరస్పాండెంట్ ఎజాస్ అహ్మద్ అందించారు.

అరుదైనవి.. విలువైనవి..

కళాశాలలో యూజీ స్థాయిలో ప్రత్యేక తెలుగు చదివే విద్యార్థులు 500 మంది, పీజీ విద్యార్థులు 80 మంది ఉంటారు. కళాశాలలో ప్రత్యేకంగా కేటాయించిన గదిలో కేంద్రాన్ని ఏర్పాటు చేసి దాని ద్వారా అరుదైన.. విలువైన పుస్తకాలను అందుబాటులోకి తెచ్చి విద్యార్థులకు అందించనునున్నారు. భాషా, సాహిత్యం, సామాజిక శాస్త్రానికి సంబంధించిన వివిధ రకాల పుస్తకాలను చదివేందుకు వీలు కల్పిస్తారు. ఈ మేరకు తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతి, జానపదం, చరిత్ర, విద్యా సంబంధిత పరిశోధన పుస్తకాలు, గ్రంథాలు తదితర వాటిని సిద్ధం చేశారు. కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో కంప్యూటర్, ప్రింటర్, ప్రొజెక్టరు, స్కానర్‌ను సిద్ధం చేశారు. వాటి ద్వారా అవసరమైన సమాచారాన్ని ప్రతుల రూపంలో, స్కానింగ్ ద్వారా తీసుకునే అవకాశం కల్పించనున్నారు. ప్రధానంగా పరిశోధనాసక్తి, తెలుగు భాషా సాహిత్యంపై అభిరుచి పెంచేలా విభిన్న కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇదో మౌలిక వనరుల కేంద్రంగా మారనుంది.



కేంద్రంలో పుస్తకాలు



ఏర్పాటు చేయనున్న మహాకవుల చిత్రాలు

విద్యార్థులకు ప్రయోజనాలు ఇలా..

- పరిశోధన కేంద్రంలో కథలు, కవితలు రాసే విధానం, వివిధ ప్రక్రియలపై శిక్షణ.
- వివిధ కార్యక్రమాల నిర్వహణతో ప్రోత్సహిస్తూ అవగాహన కల్పిస్తారు.
- సమకాలీన అంశాలపై చర్చాగోష్ఠి నిర్వహించి ప్రేరేపిస్తారు.
- లోతైన అధ్యయనానికి వనరులు సమకూర్చుతారు.
- సృజనాత్మకతను వెలికితీసేలా అనుభవజ్ఞులు మార్గదర్శనం చేయనున్నారు.

అపారమైన సాహితీ సంపద..

– డా.చెప్పెల హరినాథశర్మ, పీజీ తెలుగు శాఖ అధ్యక్షులు



రాష్ట్రంలో అపారమైన సాహితీ సంపద ఉంది. వాటికి సరైన వసతులు లేక కాలగర్భంలో కలిసి కనుమరుగవుతోంది. వెలుగులోకి రాని సాహితీ సంపద చాలానే ఉంది. కొంతమంది కవుల పరిస్థితి అలానే ఉంది. ఈ క్రమంలో పరిశోధన దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తాం. నవ ఆవిష్కరణలను ప్రోత్సహించేలా పరిశోధనా దృక్పథాన్ని పెంపొందిస్తాం. తెలంగాణ పునర్నిర్మాణం పేరిట తెలంగాణ సాహిత్యాన్ని పునర్నిర్మించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. భవిష్యత్తులో మరింత విస్తృతం చేస్తాం.

విద్యార్థులకు మేలు..

– రమణి, యూజీ తెలుగు శాఖ అధ్యక్షురాలు



పరిశోధన కేంద్రంతో విద్యార్థులకు మేలు చేకూరుతుంది. సాహిత్యం అందుబాటులోకి వస్తే జ్ఞానం మరింతగా వికసిస్తుంది. అన్ని అంశాల్లో జిజ్ఞాస పెంచుకోవచ్చు. పరిశోధనలు చేసే వారికి ప్రోత్సాహం అందించవచ్చు. ఇందుకు అన్ని రకాల పుస్తకాలు లభించే అవకాశం ఉంది. సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉంటుంది. అధ్యాపకులకు ఉపయోగమే.

ఆసక్తి పెంపొందించేందుకే..

– నిర్మలాకుమారి, సహాయక ఆచార్యురాలు



విద్యార్థులకు పరిశోధనా రంగంపై ఆసక్తి పెంపొందించేందుకు ఉపయోగకరంగా ఉంటుంది. మరుగునపడ్డ సాహితీకారులు, కవులను వెలుగులోకి తెచ్చే అవకాశం ఏర్పడుతుంది. ఈ కేంద్రం విద్యార్థులకు ఒక వరం లాంటిది. అపురూపమైన సాహితీ సంపద అందరికీ అందాలి. అప్పుడే మన ప్రాంత గొప్పదనం కూడా అందరికీ తెలిసి వస్తుంది. ఆ దిశగా నిరంతరం పరిశోధనలు సాగాలి అనేది నా ఆకాంక్ష.

మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలి

మెదక్ కలెక్టరేట్: పర్యావరణాన్ని పరిరక్షించాలంటే మట్టి గణపతులనే ప్రతిష్ఠించాలని నేషనల్ గ్రీన్ కోర్ ప్రోగ్రాం సమన్వయకర్త సౌమ్య పిలుపునిచ్చారు. కాలుష్య నియంత్రణ మండలి, నేషనల్ గ్రీన్‌కోర్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ బాలురోన్నత పాఠశాలలో మట్టి గణపతి విగ్రహాల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎన్‌జీసీ అధికారి సౌమ్య మట్టితో సులభంగా వినాయక విగ్రహం తయారు చేయడంపై మెదక్, పాపన్నపేట, వెల్దుర్తి, కొల్చారం, చిన్నశంకరంపేట మండలాల ఎన్జీసీ బాధ్యులకు శిక్షణ ఇచ్చారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల చెరువులు కలుషితమై జలచరాలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎన్జీసీ జిల్లా సమన్వయకర్త శ్రీనివాస్, ఉపాధ్యాయులు రామాంజనేయులు, సుధాకర్, బాలకృష్ణ, సబ్రిన్‌ఫాతిమా పాల్గొన్నారు.



తయారు చేసిన మట్టి గణపతులతో విద్యార్థులు

కలెక్టరేట్‌లో హరితహారం

మెదక్ కలెక్టరేట్: కలెక్టరేట్‌లో బుధవారం హరితహారం నిర్వహించారు. పాలనాధికారి భారతిహొళికెరి, సంయుక్త పాలనాధికారి సురేశ్‌బాబు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాలనాధికారి మాట్లాడుతూ హరితహారంలో భాగంగా ప్రతి ఒక్కరు కనీసం ఐదు మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్పీ చందనా దీప్తి, డీఆర్వో రామానుజచార్యులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న పాలనాధికారి భారతి హొళికెరి, చిత్రంలో ఎస్పీ చందనాదీప్తి, జేసీ సురేశ్‌బాబు